జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 148 | హైదరాబాద్, ఆగష్టు 11 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## కారు స్పీడ్‌కు బ్రేకులువేసేలా..

# కాంగ్రెస్ వ్యూహం!



హైదరాబాద్, : శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారిచింది. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ ప్లాన్ రెడీ చేస్తోంది. డిసెంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో.. అధికార బీఆర్ఎస్‌ను దీటుగా ఎదుర్కొనేలా కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ప్రచార వ్యూహాలు, నియోజక వర్గాల వారీగా సర్వేలు, బీఆర్ఎస్ పార్టీపై ఎదురుదాడి, అభ్యర్థుల ఎంపికలపైన హస్తం ఫోకస్? పెట్టింది. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలతో ఇప్పటి వరకు పార్టీ చేసిన కార్యక్రమాలను ఇంటింటికి చేర్చేందుకు కాంగ్రెస్ శ్రేణులతో సహా అనుబంధ విభాలను పూర్తిస్థాయిలో మోహరించాలని నిర్ణయించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి పనులు, డిక్లరేషన్లలో పొందుపర్చిన అంశాలను ప్రజల్లోకి విస్తృతం చేయనున్నారు. నిరుద్యగ భృతి, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, భూ అక్రమణలు, ధరణితో రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించనున్నారు.

**వడ్డీ మాఫీ కూడా చేయాలి..**

గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలు.. అమలు కానీ అంశాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ వ్యతిరేకతను అనుకూలంగా మల్చుకోవాలనే ఆలోచన చేస్తున్నారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఇప్పటీ వరకు చేయకపోగా.. ఎన్నికల ముందు ఓట్ల కోసం రైతు రుణమాఫీ చేస్తామని చెబుతున్న అంశాన్ని తిప్పికొట్టాలనే యోచిస్తున్నారు. రైతు రుణమాఫీ ఆలస్యం కావడం వల్ల.. ప్రభుత్వం ఇచ్చే రూ.లక్ష వడ్డీలకే సరిపోతందని, వడ్డీతో సహా చెల్లించాలనే డిమాండ్‌తో ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. దళిత బంధుతో పాటు బీసీ బంధు పూర్తిగా అమలు చేయాలని ఆయా వర్గాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే యోచనలో హస్తం పార్టీ నాయకులున్నారు.

**అభ్యర్థుల ఎంపికలో మూడంచల వడపోత..**

అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహారించాలనే నిర్ణయానికి వచ్చారు. అధికార బీఆర్ఎస్ పార్టీని ధీటుగా ఎదుర్కొనే వారు ఉండాలనే అభిప్రాయంతో ఉన్నారు. కర్ణాటక తరహాలోనే తెలంగాణలోనూ అభ్యర్థుల ఎంపికపై పారదర్శక విధానాన్ని అనుసరించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. దీంతో మూడంచల వడపోత ప్రక్రియను అనుసరించనుంది. ప్రధానంగా మొదటి దశలో నియోజక వర్గాల వారీగా ఆశావాహుల నుంచి దరఖాస్తులను తీసుకుంటారు. పోటీ చేసే వారిని నుంచి దరఖాస్తుల స్వీకరణ, సునీల్ కనుగోలు బృందంతో పాటు పీసీసీ సర్వే నివేదికల ఆధారంగా ప్రజాదరణ కలిగిన నేతల జాబితాను తయారు చేసి.. ఆ నివేదికను పార్టీ అధిష్టానానికి నివేదించనున్నారు. అనంతరం పార్టీ స్క్రీనింగ్ కమిటీ, కేంద్ర ఎన్నికల కమిటీకి అందజేస్తారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) తుది నిర్ణయం తీసుకని అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 119 నియోజక వర్గాలకు 40 నుంచి 50 చోట్ల వివాదం లేకుండా ఒక్క అభ్యర్థే పోటీలో ఉన్నట్లుగా పీసీసీ అంచనా వేస్తోంది. అయితే వారిని సర్వేల అధారంగా ముందే ప్రకటించాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో తొలి జాబితా విడుదల చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**పోటీకి పెరుగుతున్న ఆశావాహులు..**

మరోవైపు దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో త్వరలోనే ఎన్నికలు జరగనున్న అసెంబ్లి%ు% ఎన్నికలపై కాంగ్రెస్ అధిష్టానం ఫోకస్ పెట్టింది. హస్తం పార్టీకి జనాల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుండటంతో .. పార్టీ తరపున పోటీ చేసేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం మినహా రాష్ట్రంలో మిగిలిన 16 పార్లమెంట్ నియోజక వర్గాల్లో పోటీకి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ఉన్నారు. ఈ క్రమంలోనే ఆశావాహులు సంఖ్య భవిష్యత్తులోనూ మరింతగా పెరిగే అవకాశం ఉందని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లి నియోజక వర్గాల్లో పోటీ చేసినా.. గెలుస్తామనే ఆశలు పెట్టుకోవడం లేదు. ఇక్కడ మొదటి నుంచి మజ్లిస్ పార్టీ హవానే ఉంటుందని, పోటీ అనేది నామమాత్రంగానే ఉంటుందనే అభిప్రాయంతో కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు.

## హైదరాబాద్ భవిష్యత్ కోసం భారీగా మెట్రో విస్తరణ: కేటీఆర్




హైదరాబాద్ : హైదరాబాద్ భవిష్యత్ కోసం భారీగా మెట్రో విస్తరణ చేపట్టాల్సి అవసరం ఉందని రాష్ట్ర ఐటీ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. మెట్రో రైల్ మాస్టర్ ప్లాన్‌పై కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. ఎయిర్‌పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణంపై ప్రత్యేకంగా చర్చించారు. మెట్రో రైల్ భవన్‌లో నిర్వహించిన సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ భవిష్యత్ కోసం భారీగా మెట్రో విస్తరణ అవసరం అని పేర్కొన్నారు. నగరంలో రద్దీ, కాలుష్యం తగ్గాలంటే మెట్రోను విస్తరించకు తప్పదన్నారు. విశ్వనగరంగా మారాలంటే ప్రజా రవాణా బలోపేతం కావాలన్నారు. మెట్రో విస్తరణకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు వేగంగా కార్యక్రమాలు చేయాలన్నారు. 48 ఎకరాల భూమిని మెట్రో డిపో కోసం అప్పగించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మరిన్ని కోచ్‌లను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఫీడర్ సేవలను మెరుగుపరచడంతో పాటు ఫుట్‌పాత్‌లను అభివృద్ధి చేయాలన్నారు. మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌ల కోసం ఇప్పటికే ఉన్న, ప్రతిపాదిత మెట్రో స్టేషన్‌లకు సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని కేటీఆర్ ఆదేశించారు.

## కాళేశ్వరం పరివాహక ప్రాంతాల్లో..

# పర్యాటకాభివృద్ధి..

## 17 రిజర్వాయర్లు, 3బ్యారేజీల్లో బోటింగ్



హైదరాబాద్, : ప్రపంచంలో ఇంజనీరింగ్ అద్భుతంగా భాసిల్లుతున్న కాళేశ్వరం బహుళార్ధక సాధక ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలకు పర్యాటక నగిషీలు దిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధంచేసింది. ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణాదికి విస్తరించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొదట రూ. 750 కోట్లు కేటాయించినప్పటికీ సవరించిన అంచనావ్యయాలతో రూ. 881కోట్ల 77 లక్షలతో డీపీఆర్ సిద్ధం చేస్తోంది. కళేశ్వరం నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించని కేంద్రప్రభుత్వం

(మిగతా 2లో..)

## వికారాబాద్ జిల్లాలో రెచ్చిపోయిన పిచ్చికుక్క..

8 మందికి తీవ్ర గాయాలు




బొంరాస్ పేట్, : వికారాబాద్ జిల్లాలో పిచ్చికుక్క రెచ్చిపోయింది. ఎనిమిది మందిపై దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఆరుగురు చిన్నారులునవారు. ఈ ఘటన ఇవ్వాల కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ మండలం రేగడి మైలారంలో జరిగింది. పిచ్చి కుక్క స్వైర విహారం చేసి 8 మందిపై దాడికి పాల్పడింది. గురువారం ఉదయం పాఠశాలకు బయలుదేరిన ఆరుగురు చిన్నారులు నర్మదా, చిన్న, మమతతో పాటు మరో ఇద్దరు పెద్దలు కుమ్మరి రాములు, ఫుల్ సింగ్ పై విరుచుకుపడింది. కుక్క దాడితో చిన్నారులు ఎడ్పులు, పెడబొబ్బలె పెట్టారు. వారి రోదనలు మిన్నంటడంతో గమనించిన గ్రామస్తులు కుక్కను తరిమేసి బాధితులను కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.నలుగురు చిన్నారులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామాలలో గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్క లను అదుపు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గ్రూప్-2 అభ్యర్థుల అర్తనాదాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, : గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని విద్యార్థులు, నిరుద్యోగ యువత చేస్తున్న ఆందోళనకు మద్దతు పలికితే.. ప్రజల పక్షాన ఆలోచించాల్సిన పాలకులు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి నియంతలా ప్రవర్తిస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. విద్యార్థుల పక్షాన ప్రజాస్వామిక పోరాటం చేస్తున్న నాయకులను అరెస్టులు చేయడం దుర్మార్గమని గురువారం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, విద్యావేత్త రియాజ్‌ను మఫ్టీ పోలీసులు తన కోచింగ్ సెంటర్‌లో అరెస్టు చేసి ఎక్కడికి తీసుకెళ్లారో తెలియడం లేదన్నారు.ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌తో పాటు విద్యార్థి సంఘం నాయకులను కూడా అక్రమ అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. అరెస్టు చేసిన కాంగ్రెస్ నాయకులను విడుదల చేయాలని, గ్రూప్- అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకపోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేయడానికి సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు.ప్రభుత్వం నిరుద్యోగుల అర్తనాదాలను వినకుండా.. తొమ్మిదేళ్లుగా కేసీఆర్ నీరోను తలపించే విధంగా పాలన సాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు ఓట్లు, సీట్లే లక్ష్యంగా ఉద్యోగార్థులకు సన్నద్ధతకు సమయం ఇవ్వకుండా అగ్ని పరీక్ష పెడుతున్నారని ఆయన విమర్శించారు. గ్రూప్- 2 పరీక్షల వాయిదాకు లక్షలాది మంది చేస్తున్న డిమాండ్‌పై ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలన్నారు



## రూరల్ మండలంలో నా భూమి నాదేశం కార్యక్రమం ప్రారంభం



గుడివాడ : మన అమర జవాన్లను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పౌరులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యయని ఎంపిపి గద్దే పుష్పరాణి, ఎంపిడివో వెంకటరమణలు అన్నారు. గురువారం రూరల్ మండలంలోని వలివర్తిపాడులో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మేరీ మాటీ. మేరీ దేశ్ (నా భూమి. నా దేశం) పేరిట నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యసాయ అధికారి బి.అనంతలక్ష్మి, వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షులు మట్టా జాన్‌విక్టర్, మాజీ సర్పంచ్ శాయని నాగబాబు, ఉపసర్పంచ్ రవి, బ్యాంక్ అధ్యక్షుడు చింత శ్రీను, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలపాల కిరణ్‌కుమార్, వైసీపి నాయకలు గద్దె రాము, పంచాయతీ కార్యదర్శి అనుల, జి.రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి మైనార్టీ అధ్యక్షుడిగా షేక్ సర్కార్



గుడివాడ : గుడివాడ నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు షేక్ సర్కార్, పట్టణ మైనార్టీ విభాగపు అధ్యక్షుడిగా షేక్ జానీషరీఫ్‌లైనట్లు మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నిమితులైన సర్కార్, జానీషరీఫ్‌లు మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని శక్తి వంచన లేకుండా పనిచేసి, టిడిపిని అధికారంలోకి రావడం కోసం కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యుడు, జిల్లా అధ్యక్షులు కోనకళ్ళ నారాయణరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మచిలీపట్నం పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు రాజాలకు కృతజ్ఞతలు తెలిపారు.




## కాపు వనిత క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



నరసాపురం, ఆగస్టు 10 (ప్రజాపాలన ప్రతినిధి) : యునైటెడ్ కాపు ఇంటర్నేషనల్ సర్వీస్ క్లబ్ వారి కాపు వనిత క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని పుప్పాల వారి దేవిడీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు వనిత క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాపు వనిత క్లబ్ ద్వారా కేవలం కాపు వర్గానికే కాకుండా అన్ని వర్గాలవారికి సేవలందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కాలరును పూర్వపు అధ్యక్షురాలు వలవల సావిత్రి నుండి రీజనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగిరినీడి రాజలక్ష్మి చేతుల మీదుగా నూతన అధ్యక్షురాలు పుప్పాల ఉమామహేశ్వరి మెడలో వేసి ఆమెకు అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షురాలు పుప్పాల ఉమామహేశ్వరి మాట్లాడుతూ అందరినీ మమేకం చేసుకుంటూ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. క్లబ్ నూతన కార్యదర్శిగా బండి స్వర్ణలత, కోశాధికారిగా రంగినీడి భరణి, సహాయ కార్యదర్శిగా తోట భారతి, ఉపాధ్యక్షురాలుగా పిప్పళ్ళ సుప్రజ, పుప్పాల ఉషాకమల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళ అయిన సత్తినేని దుర్గకు బియ్యం బస్తా, నిత్యావసర వస్తువులు అందజేశారు. పదవ తరగతి విద్యార్థిని పామర్తి వర్షితకు 5 వేల రూపాయలను ఉపకార వేతనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల పుష్ప, గంటా వెంకటరమణ, శుంకర రాజకుమారి, మానేపల్లి నాగమణి, శిరిగినీడి రమామణి, పిప్పళ్ళ రాజ్యలక్ష్మి, పుప్పాల రమ, వి .లక్ష్మి, పుప్పాల జ్యోతి, కొండేటి భారతి, కొండేటి పద్మ వెంకటలక్ష్మి, కొండేటి సత్యవతి, పుప్పాల రంగనాథ, అడబాల వాణి, పుప్పాల దీపాదేవి, పుప్పాలపద్మ పాల్గొన్నారు.

## తెదేపా బీసీ సెల్ కార్యవర్గ సమావేశం



నరసాపురం, ఆగస్టు 10 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ పట్టణ బీసీ సెల్ అనుబంధ కమిటీ సమావేశం గురువారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. నరసాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి బీసీ సెల్ అనుబంధ కమిటీ సభ్యులందరూ హాజరై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. పట్టణంలో తమ తమ వార్డుల్లో జరుగుతున్న జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని, మహిళాశక్తి కార్యక్రమం నియోజకవర్గంలో ఎక్కడ నిర్వహించినా బీసీ సెల్ అనుబంధ కమిటీ కార్యవర్గ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పెంద్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పాడ సత్యనారాయణ, సోమరాజు శ్రీను, బొడ్డు నాగబాబు, ఎలగాని రామకృష్ణ, దేశెట్టి సత్యనారాయణ, పంపన సత్యనారాయణ, దొంగ మురళి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా డాక్టర్ ఆరేపల్లి రాజేందర్‌ను నియమించాలి...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా నియమించాలని బహుజన సంఘాల నాయకులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశాయి. ఈ సందర్భంగా వారు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆరేపల్లి రాజేందర్ యన్ టి పి సి లో 36 సంవత్సరాలు మంచి ఉన్నత ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి చేసే సంక్షేమ పథకాలు అభివృద్ధికి ఆకర్షితులై 4 సంవత్సరాలు ముందుగానే ఉద్యోగానికి రాజీనామా చేసి బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుల సమక్షంలో కలవడము జరిగిందని,రాజేందర్ దళిత మేదావి అని,దళితుల అభివృద్ధి కోసం గడిచిన 40 సంవత్సరాలుగా ఎంతో కృషి చేస్తున్నారని, స్వచ్ఛంద సంస్థలని సృష్టించి నేషనల్ నెట్ వర్క్ ఫోరం ద్వారా స్వచ్ఛంద సంస్థలకి ఎంతో సహాయం సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా జాతీయ స్వచ్ఛంద సంస్థలు స్థాపించి తెలంగాణ రాష్ట్రంలో వేదావులందరిని ఏకతాటి పైకి తీసుకువచ్చిన యస్ సి యస్ టి లను తీసుకువచ్చిన రాజేందర్ పలు స్వచ్ఛంద సంస్థల ద్వార విద్య రంగం ముందున్న కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.యన్ టి పి సి లో సౌత్ బారత్ లో ఎంతో విలువైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజేందర్ విద్య వైద్య పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించారన్నారు.అదేవిధంగా బి ఆర్ యస్ రాజకీయ పార్టీలో ఉంటు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో పురపాలక సంఘము ఎన్నికలో యం యల్ సి ఎన్నికలో ఎంతో కీలకమైన పాత్ర పోషించిన విజయం సాధించిన ఘనత సాధించుకున్న గొప్ప చరిత్ర సృష్టించిన రాజేందర్ చురుగ్గా రేసు గుర్రం వలే పరుగులు తీయుట ఆయన అలవాటు అని,దళిత మేధావి ఉన్నతమైన ఉద్యోగంకు రాజీనామా చేసి స్వచ్ఛంధ సంస్థల ద్వారా అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించిన రాజేందర్ బి ఆర్ యస్ పార్టీ అభి వృద్ధికి తోడ్పడటం జరిగింది.డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి ఇవ్వాల్సిన అవసరమై ఉందని స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు జాతీయ నెట్ వర్క్ పోరం ద్వార ఎన్నో పలు కార్యక్రమాలు చేయుడం కై ముందున్నారు సచ్చేంతంగా తమ వంతు సమర్థవంతమైన బాధ్యతను నిర్వర్తించడం జరుగుతుంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రత్యేక చొరవ తీసుకుని ఎస్సీ ఎస్టీ చైర్మన్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ లేదా లీడ్ క్యాప్ చైర్మన్ పదవి ఇవ్వగలరని చైర్మన్ పదవి ఇచ్చి పార్టీకి ఎక్కువ సేవ చేయించుకోవాలని డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ కు తగిన గుర్తింపు ఇవ్వాలని పలు స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నాయి. 100కు పైగా ఉన్న స్వచ్ఛంద సంస్థలు జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల ఫోరంగా ఏర్పడి అనేక కార్యక్రమాలు చేస్తున్నాయి. కాబట్టి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజేందర్ సేవలను గుర్తించి ఎక్కువగా వాడుకోవాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య పి ఎల్ పౌండేషన్ నాగబ్రహ్మాచారి లంక ప్రవన్నకుమారి, తాటే విజయకుమార్,రాములు యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ కు చెందిన పలువురు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రణాళికల తయారులో వ్యవసాయ గణన కీలకం: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 10, ప్రజాపాలన :ప్రభుత్వ ప్రణాళికల తయారీలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వ్యవసాయ గణన కీలకమైనదని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య ప్రణాళిక అధికారి జి. సత్యం, జిల్లా వ్యవసాయ అధికారి జి.కల్పనతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రణాళికల తయారీలో వ్యవసాయ గణన కీలకమైదని, 2021-22 సంవత్సరం ఆధారంగా చేసుకొని గణన నిర్వహించేందుకు ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లు తీసుకున్న శిక్షణలో గణన సంబంధిత అంశాలపై పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉద్యానవన అధికారి, నీటి పారుదల శాఖ అధికారి, పంచాయతీ అధికారి, పశు సంవర్ధకశాఖ అధికారి సభ్యులుగా ఉంటారని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్ల ద్వారా డిజిటల్ విధానంలో వివరాలను సేకరించి యాప్ ద్వారా గణన చేయడం వలన ఖచ్చితమైన సమాచార నమోదు సులవు అవుతుందని, ఈ నెల 20వ తేదీ లోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సామాజిక వర్గాల వారిగా రైతుల సంఖ్య సాగు కమతాల విస్తీర్ణం, పంటల రకం, నీటి వినియోగం, వ్యవసాయానికి అందుబాటులో ఉన్న యంత్రాల వివరాలు, సాగు నీటి వనరులు, వ్యవసాయ సంబంధిత పూర్తి సమాచారాన్ని భూ కమతాల వారిగా రెవెన్యూ గ్రామాన్ని యూనిట్గా తీసుకొని మొబైల్ ద్వారా సర్వే / గణన చేయడంతో పాటు ప్రభుత్వ ప్రణాళిక రూపకల్పన ఆవశ్యకతపై రాష్ట్ర అర్ధగణాంక శాఖ ఉప సంచాలకులు పి.రవీందర్రెడ్డి, జిల్లా ఉప గణాంక అధికారి అశోక్రెడ్డి పవర్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమం ఉప గణాంక అధికారులు, మండల ప్రణాళిక, గణాంక అధికారులు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు దారి మళ్లింపు



బాపట్ల జిల్లా ప్రజపాలన 10 :సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వంఆంధ్ర ప్రదేశ్ లో ప్రతి కలెక్టరేట్ వద్ద బిజెపి నాయకులు ఆందోళనఅసలే నిధులు లేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోతున్న తరుణంలో కేంద్రం నుంచి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయటం లేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక కష్టాల్లో పంచాయతీలురాష్ట్ర సర్కారు సర్పంచుల ఉసురుతీస్తుంది. సర్పంచ్ వార్డు సభ్యులకు తెలియకుండా పంచాయతీ బోర్డు తీర్మానం లేకుండా ఆయా పంచాయతీ ఖాతాల నుంచి నిధులు మళ్లించడం దారుణంగ్రామపంచాయతీలు నిర్వీర్యమైపోయాయి పంచాయతీ ఖాతాల నుంచి నిధులు దారి మళ్ళించడం రాజ్యాంగ విరుద్ధం అప్పులు తేవడం ఆస్తులు అమ్మేయడం కనిపించిన చోట్లల్ల తాకట్టు పెట్టడం ఈ మూడు మార్గాలు అయిపోయాయి ఇప్పుడు పంచాయతీ నిధులు మళ్లింపు మీద పడ్డారు బిజెపి యువ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణ చైతన్యకేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులను దారి మళ్ళించి సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వ వైఖరి పై ప్రతి జిల్లా కలెక్టర్ వద్ద గురువారం బిజెపి, జనసేన ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం ను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని బిజెపి పార్టీ యోమోర్చా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. బాపట్ల పట్టణం ఫుడ్ సైన్స్ కళాశాల నందు బిజెపి జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం బిజెపి యువ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణ చైతన్య పాల్గొని వారు మాట్లాడుతూ: పంచాయతీలకు సొంత నిధులు చాలా స్వల్పంగా ఉంటాయి గ్రామంలో వసూలు చేసే ఆస్తి పన్ను కొళాయి పన్ను షాపులు అద్దె రూపంలో వచ్చే ఆదాయంతో పాటుగా చెరువులు ఇతర ఆదాయం వనరుల నుంచి లభించే మొత్తం స్వల్పంగానే ఉంటుంది. సగటున 70% కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని నుంచి వచ్చే నిధుల మీదే పంచాయతీ పాలన సాగుతుంది.కొన్ని మేజర్ పంచాయతీలు మినహా మైనర్ పంచాయతీలు అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల మీదనే ఆధారపడతాయి అందులో తలసరి గ్రాంటు వృత్తి పన్ను సీనరేజీ నిధులు, గ్రామంలో జరిగే ఆస్తుల క్రయ విక్రయాలపై రిజిస్ట్రేషన్ ఫీజుల ద్వారా లభించే ఆదాయంతో పాటు వాటా వంటివి పంచాయతీలకు దక్కుతాయి, ప్రస్తుతం తలసరి ఏడాదికి నాలుగు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు గ్రాంటుగా ఇస్తుంది అంటే 3000 జనాభా ఉన్న గ్రామానికి ఏడాదికి దాదాపు 12,000 గ్రాండ్ వస్తుంది.పంచాయతీ నిధుల్లో పారిశుద్ధం రోడ్లు డ్రైన్లు నిర్వహణకు 40 శాతం వరకు ఖర్చు అవుతాయి సిబ్బంది వేతనాలకు మరో 30% ఖర్చు అవుతాయి వీధి దీపాలు తాగునీటి అవసరాలకు 30 శాతం వరకు వెచ్చించాల్సి ఉంటుంది. దాంతో అభివృద్ధి పనులకు ఆస్కారం కలగడం లేదన్నది పంచాయతీల పాలకవర్గాల అభిప్రాయం,పంచాయతీలకు రెండు విడతలగా వచ్చిన నిధులను ఇప్పటికే ఏపీ ప్రభుత్వం విద్యుత్ బకాయిల కింద జమ చేసింది. నిబంధన ప్రకారం ఆర్థిక సంఘం నిధులను పంచాయతీల ఖాతాలకు మళ్ళించి అక్కడ నుంచి విద్యుత్ సంస్థలకు జమ చేసింది. దాంతో అనేక చోట్ల పంచాయతీ ఎకౌంట్లు ఖాళీ అయిపోయాయి,దాంతో ప్రభుత్వం తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలుచోట్ల బిజెపి శ్రేణులు సర్పంచులు ఆందోళనకు పూనుకున్నారు. 73 74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశలో నిధులు కేటాయింపు ఉండాలి కానీ దానికి భిన్నంగా కేటాయించి నిధులను పక్కదారి పట్టిస్తే స్థానిక సంస్థలు ఏం కావాలి, బిజెపి యువ మోర్చా కృష్ణ చైతన్య ప్రశ్నించారు.

# పర్యాటకాభివృద్ధి..

(మొదటి పేజీ తరువాయి)

టూరిజం అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించాలని ఇప్పటికే కేంద్ర పర్యాటక శాఖకు నివేదికలను సమర్పించింది.

అయితే కేంద్రం నుంచి స్పందన లేకపోవడంతో రాష్ట్రం నిధుల్లోంచి రూ. 881 కోట్ల 77 లక్షలతో కాళేశ్వరం టూరిజం సర్క్యూట్ పేరుతో పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం సిద్ధమైంది. కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయం చుట్టూ సుమారు 15 ఎకరాల్లో అడవిని అభివృద్ధి చేయడంతో పాటుగా ఈ ఆలయ సమీపంలో విశాలంగా ప్రవహిస్తున్న గోదావరి నదిపై పడవ ప్రయాణం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడంతో పాటుగా సర్వే పనులుపూర్తి చేసింది. అలాగే రామప్ప ఆలయం, రామప్ప టెంపుల్ పరిసరాలను పర్యాటకులను ఆకట్టుకునే విధంగా చెరువులో బోర్ట్స్ తో పాటుగా బడ్జెట్ హెూటల్ నిర్మాణాలను చేపట్టనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోత ప్రాజెక్టు లో క్యూయిజ్ బోట్లు నడపాలని పర్యాటక శాఖ నిర్ణయించింది. గోదావరి, ప్రాణహిత, అంతర్వానిగా సరస్వతీ నది సంగమించే ప్రాంతంలో పర్యాటకాభివృద్ధి చ?స్తే తెలంగాణ పర్యాటకులతో పాటుగా సరిహద్దులోని మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి అత్యధికంగా పర్యాటకులు వచ్చే అవకాశాలున్నాయని టూరిజం శాఖ అంచనావేస్తోంది. లక్ష్మీ బ్యారేజ్ నుంచి 22 కిలోమీటర్ల మేర వాటర్ స్పోర్ట్స్ తోపాటుగా గ్లైడింగ్ ఏర్పాటు చేయడంతో పాటుగా కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన ప్రవాహ కాలువల్లో బోటింగ్ ఏర్పాటు, పరివాహక ప్రాంతాల్లో గ్రీనరీ పెంచేందుకు పక్కా ప్రణాళికను పర్యాటక శాఖరూపొందించింది. పర్యాటకులు రాత్రి బస చేసేందుకు కళేశ్వరం ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో బడ్జెట్ హెూటళ్లు, విశ్రాంతి గృహాల నిర్మాణాలకు ప్రణాళికలను పర్యటక శాఖ సిద్ధం చేసినట్లు సమాచారం.

ప్రాణహిత తెలంగాణ లో ప్రవేశించే ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధి చేస్తే రాష్ట్రంలోని పర్యాటకులతో పాటుగా మహారాష్ట్ర సిరోంచ నుంచి అత్యధికంగా పర్యాటకులు వచ్చే అవకాశాలున్నాయి. ఇటీవల వాటర్ క్రీడలపై విదేశాల్లో అధ్యయనం చేసిన ప్రతినిధి బృందం అంతర్జాతీయ ప్రమాణాలతో వాటర్ స్పోర్ట్స్ కు నివేదికలను రూపొందిస్తోంది. కాళేశ్వరం అనుసంధానంగా 22 పంపుహౌజ్ లు, 17 రిజర్వాయర్లు, 3 బ్యారేజ్ ల ప్రాంతాల్లో పడవ ప్రయాణానికి అనుకూలతలు ఉన్నట్లు పర్యాటక శాఖ సమగ్ర అభివృద్ధి నివేదికను రూపొందించింది. అలాగే మిడ్ మానేరు, రంగనాయక సాగర్, కోమటి చెరువు, మల్లన్న సాగర్ ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధికి ఉన్న విస్తృత స్థాయి అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకువచ్చిన కాళేశ్వరం పర్యాటకరంగాభివృద్ధి లోనూ అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ప్రభుత్వం తీర్చి దిద్దేందుకు సిద్ధం కావడంతో పర్యాటక శాఖ పూర్తి స్థాయిలో కాళేశ్వరం పై దృష్టి సారించింది.

ప్రపంచ పర్యాటకులకు కాళేశ్వరం వేదిక: పర్యాటక అభివృద్ధి శాఖ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలో అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు కాళ?టశ్వరం నిర్మించి చరిత్ర సృష్టించారని పర్యాటక అభివద్ధి శాఖ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ చెప్పారు. అంతర్జాతీయ పర్యాటకులు అత్యధికంగా కాళేశ్వరం చూసేందుకు వస్తున్న నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటక ప్రాంతాలుగా తీర్చి దిద్దేందుకు డీపీఆర్ సిద్ధం అవుతోందని చెప్పారు. ప్రధానంగా కాళేశ్వరం తీర ప్రాంతాల్లోని ఆలయాలు, చరిత్రాత్మక ప్రాంతాల అభివృద్ధితో పాటుగా జలాశయాల పరిసరాల్లో గ్రీనరీ పెంపుదల చేయనున్నట్లు చెప్పారు.

జలాశయాల్లో పడవప్రయాణాలు, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక శ్రద్ధతో నివేదికలను రూపొందిస్తున్నారన్నారు. అలాగే పర్యాటకులు రాత్రుళ్లు బస చేసేందుకు బడ్జెట్ హెూటళ్లను నిర్మించనునట్లు గెల్లుశ్రీనివాస్ యాదవ్ తెలిపారు. తెలంగాణలో పర్యాటాభివృద్ధికి విస్తృతమైన అవకాశాలున్నాయన్నారు. కాళేశ్వరం పరివాహక ప్రాంతాల్లో పర్యాటాకాభివృద్ధి చేస్తే సరిహద్దు రాష్ట్రాలు ఛత్తీస్‌గడ్,మహారాష్ట్ర తో పాటుగా ప్రపంచంలోని అనేక దేశాలనుంచి అత్యధికంగా పర్యాటకులు వచ్చే అవకాశులున్నాయని చెప్పారు.

## వీర ఆంజనేయస్వామి చల్లని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలి



చేవెళ్ల ఆగస్టు 10, (ప్రజాపాల):శ్రీ వీర ఆంజనేయ స్వామి వారి నాలుగవ వార్షికోత్సవము ఘనంగా నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని ఎర్రో నీ కొటాల గ్రామంలో వీరాంజనేయ స్వామి నాలువగా వార్షికోత్సవాలు లను శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం నుండి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిజ్ఞ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరాంజనేయ స్వామి చల్లని దీవెనలు ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు మహిళలు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓణీలు ఫంక్షన్ లో హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర ఆగస్టు 10 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మటూరు పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడపు రమేష్ కృష్ణవేణిల కుమార్తె దర్శిత ఓణీల ఫంక్షన్ కు మరియు వారి కుమారుడు ఉపేంద్ర పంచల వేడుకకు. హాజరై చిన్నారులను దీవించి. వారి ఆశీస్సులను అందించిన తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్. వైరా నియోజకవర్గ నాయకులు బాలాజీ నాయక్. మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. శీలం కృష్ణారెడ్డి. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు. మండల నాయకులు. నిడమానూరి వంశీ. సత్యనారాయణ. రెంటపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని చిన్నారులను దీవించారు

## బాలికలు మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్: షీ టీం ఇన్చార్జి సునీత



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు10 (ప్రజాపాలన,ప్రతినిధి) : బాలికలు మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ లు పనిచేస్తున్నాయని ఆసిఫాబాద్ షీటీం ఇంచార్జ్ సునీత అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కె సురేష్ కుమార్, అదనపు ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్ రావు, ఆదేశాల మేరకు రెబ్బెన మండల్ లోని నవేగాం జడ్పీఎస్ఎస్ హై స్కూల్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మహిళలపై హింస, ఈవిటీజింగ్, సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో తయారి 100 కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ 8712670564, కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవి, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, స్కూల్ సిబ్బంది, షీ టీం సభ్యులు స్వప్న, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశభక్తిని చాటడమే షర్ షర్ తిరంగా ఉద్దేశం: ఎమ్మెల్యే ఆత్రం సక్కు



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు10 (ప్రజాపాలన,ప్రతినిధి) : ప్రతి ఒక్కరూ తమలోని దేశభక్తిని చాటడమే షర్ షర్ తిరంగా ఉద్దేశం అని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోస్టల్ విభాగం ఆధ్వర్యంలో రానున్న పంద్రాగస్టు వేడుకలకు సంబంధించి రూ25 కు జాతీయ జెండా ఇవ్వనున్న నేపథ్యంలో అధికారులతో కలిసి జెండా ఆవశ్యకత వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పంద్రాగస్టు రోజు ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని అన్నారు. తపాలా కార్యాలయంలో జెండాలు అందుబాటులో ఉన్నాయని కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిర్యానిఫాక్స్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్ మల్లేష్, గోపాల్ నాయ, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## "మీ భద్రతే మా లక్ష్యం"

### అభయ (సేఫ్ ఆటో) మొబైల్ అప్లికేషన్ ను ప్రారంభించిన రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి




మంచిర్యాల బ్యూరో, ఆగస్టు10, ప్రజాపాలన:అత్యవసర సమయాల్లో, రాత్రి పగటిపూట ప్రయాణాల్లో ఆటోలు, క్యాబ్లో ప్రయాణించే వారు భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ 'మీ భద్రతే మా లక్ష్యం' అనే నినాదం తో "అభయ (సేఫ్ ఆటో) మొబైల్ అప్లికేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు సురక్షితంగా, పూర్తి రక్షణ తో ప్రయాణించేందుకు ఈ యాప్ ను ఆవిష్కరించడం జరిగిందని ఆపద సమయంలో అభయ్ యాప్ ను సద్వినియోగం చేసుకొని జరగబోయే ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. , ప్రయాణ సమయాల్లో ఆకతాయిగా వ్యవహరించే డ్రైవర్ల ఆటకట్టించేందుకు ఈ వాహనాలకు క్యూ ఆర్ తో కూడిన యూనిక్ నెంబర్స్ ఉపయోగ పడుతుందని అన్నారు.మార్గం మళ్లించిన అసభ్యంగా ప్రవర్తించిన, మద్యం తాగి వాహనం నడిపిన, నిబంధన విరుద్ధంగా ఎక్కువ మందిని ఎక్కించుకున్న, రాష్ డ్రైవింగ్ చేసినట్లు అనిపించిన వెంటనే మీ మొబైల్ ఫోన్ లో అభయ్ అప్లికేషన్ ఓపెన్ చేసి ఆయా వాహనాల్లో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేయాలని దీంతో. వెంటనే ప్రయాణిస్తున్న వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కి చేరుతుందని తెలిపారు. వెంటనే పోలీస్ సిబ్బంది అప్రమత్తమై వాహనాన్ని ట్రేస్ చేసి దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని ఆకతాయిల పని పడతారని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ ., మంచిర్యాల డిసిపి సుదీర్ కేకన్ , అడిషనల్ డీసీపీ ఏ ఆర్ రియాజ్ హుల్ హాక్, గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు, మంచిర్యాల ఏసిపి తిరుపతిరెడ్డి, జైపూర్ ఏసిపి మోహన్, బెల్లంపల్లి ఏసిపి సదయ్య, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్ సి ఎస్ సి పి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఈవో నాగమణి, ఏ ఆర్ ఏసిపిలు సుందర్రావు, మల్లికార్జున్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, సీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బోదకాలు వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దాం: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, ఆగష్టు 10, ప్రజాపాలన: జిల్లాలో బోదకాలు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? జి.సి. సుబ్బారాయుడు, జోనల్ మలేరియా అధికారి డా? సునీల్, మలేరియా సహాయ సంచాలకులు నాగయ్య, జిల్లా మలేరియా అధికారి డా? అనితతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి బోదకాలు మాత్రలను ఉద్యోగులకు అందించి, తాను స్వయంగా తీసుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 వేయి 614 బృందాలను, 3 వేల 228 డ్రగ్ అడ్మినిస్ట్రేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 10 నుండి 12వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1 వేయి 614 కేంద్రాలలో మందులు అందించడం జరుగుతుందని, 13 నుండి 22వ తేదీ వరకు ఇంటింటికి తిరిగి మందులను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమయంలో మాత్రలు తీసుకోని వారికి ఈ పుల 23 నుండి 25వ తేదీ వరకు అందించేందుకు ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 7 లక్షల 72 వేల మందికి అందించేందుకు మాత్రలు సిద్ధంగా ఉన్నాయని, గర్భవతులకు, 2 సం॥ల లోపు వయస్సు గల పిల్లలకు, వ్యాధిగ్రస్తులకు ఇవ్వడం జరుగదని తెలిపారు. బోద వ్యాధి నివారణ కొరకు అందరు ఈ మాత్రలు తీసుకోవాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసి బృందాల సభ్యులు జిల్లాల పరిధిలో నిర్వహించే మందుల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని, అధికారులు అలసత్వం వహించకుండా పూర్తి స్థాయిలో లక్ష్యాలను సాధించే విధంగా పని చేయాలని, మంచిర్యాలను బోద వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రజలు అందరు ఈ మందులు తీసుకొని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ పర్యవేక్షకులు విశ్వేశ్వర్రెడ్డి, ఉప వైద్యాధికారి డా? విజయనిర్మల, ప్రోగ్రామ్ అధికారి డా? నీరజ, డా? ఫయాజ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, సత్యనారాయణ, అల్లాడి శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 10, ప్రజాపాలన :జిల్లాలో ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపుద కలెక్టర్ (రెవెన్యూ) మోతిలాల్తో కలిసి జిల్లా శాఖల అధికారులతో వేడుకల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 15వ తేదీన చేపట్టనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అంగరంగ వైభవంగా నిర్వహించాలని తెలిపారు. వివిధ శాఖల పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలలో జరిగిన ప్రగతిని తెలియజేసేలా శఖలాలు ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల ఆధ్వర్యంలో జరిగిన ప్రగతిపై నివేదిక రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన పథకాల నిర్వహణ, సాధించిన విజయాలను స్టాళ్ళు ఏర్పాటు చేసి ప్రదర్శించాలని, వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు నిర్వహించాలని, వేదిక వద్ద ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లాలో జాతీయ భావం పెంపొందించేలా ఘనంగా వేడుకలు నిర్వహించాలని, జిల్లా ఖ్యాతిని చాటేలా, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ఉద్దేశాన్ని చాటి చెప్పాలి: జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు10 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని జాతీయ భావాన్ని చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ ఛాంబర్ లో తపాలా శాఖ కాగజ్ నగర్ సబ్ డివిజన్ అధికారి సతీష్ తో కలిసి జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా లో భాగంగా ప్రతి ఒక్కరు తపాలా కార్యాలయంలో 25 రూపాయలు చెల్లించి జాతీయ పతాకాన్ని తీసుకుని వారి ఇంటి పై ఎగురవేసి జాతీయ భావాన్ని చాటి చెప్పాలని కోరారు.

## శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి: ఐక్య విద్యార్థి సంఘాలు

మంచిర్యాల టౌన్, ఆగష్టు 10, ప్రజాపాలన : శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో సాయి చరణ్ అనే 10వ తరగతి చదువుతున్న విద్యార్థి పై పాఠశాలలో విద్యా ను బోధిస్తున్న వి ఎన్ రావు విజయ్ కుమార్ అను ఇద్దరు ఉపాధ్యాయులు ఇష్టం వచ్చినట్లు కొడుతూ నోటికి వచ్చిన మాటలతో దూషించారు అని ఆరోపించారు. విద్యార్థికి దెబ్బలు తాకడం తో చెవులో నుంచి రక్తం వచ్చి గడ్డ కట్టిందని డాక్టర్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు అని అన్నారు. విద్యార్థిని చితక బాదిన పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సదరు ఉపాధ్యాయులను విధుల నుంచి తొలగించి విద్యార్థి ఆసుపత్రి ఖర్చులు పూర్తిగా యాజమాన్య మే భరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ సాయి శివ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు అనుకులించే పార్టీలకే ఎంఆర్పిఎస్ మద్దతు

### ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపొగు సురేష్మాదిగ వైసిపి మాదిగలను మోసం చేసింది

గుడివాడ : వర్గీకరణకు మద్దతు ఇచ్చే పార్టీలకు మంద కృష్ణమాదిగ నాయకత్వంలోని రాష్ట్ర ఎంఆర్పిఎస్ పూర్తి మద్దతును ఇస్తుందని, గత ఎన్నికల్లో జగన్మోహరెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని అలాంటి వారికి బుద్ధి చేపేందుకు మాదిగలు సిద్ధంగా ఉన్నారని ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపొగు సురేష్ అన్నారు. గురువారం స్థానిక రైలేపేటలోని వేల్పుల నాగబాబు అధ్వర్యంలో మాదిగ రిజ్వరేషన్ పోరాట సమితి గుడివాడ నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్మాదిగ మాట్లాడుతూ 29సం॥లుగా ఎస్సీ వర్గీకరణకోసం పోరాటం చేస్తున్న కృష్ణమాదిగ అధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడం వల్లే నేడు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అములు అవుతున్నట్లు వాటిలో వితంతువుల పెన్షను, నేడు అములు అవుతున్న అరోగ్యశ్రీ, తదితర పథకాలు అములు అవుతునయన్నారు. 2019 ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి మాదిగలకు న్యాయం చేస్తాని చెప్పి మోసం చేసారన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 11, ఆగష్టు 2023

# అప్పుల్లోనే అభివృద్ధి!

విద్యార్థుల, యువకుల ఆత్మార్పణలతో, బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు ఒక కుటుంబ దోపిడీకి విలవిలలాడుతున్నది. రెవెన్యూ మిగులు ఉన్న రాష్ట్రం మోయలేనంత అప్పుల భారంతో ఆర్థికంగా దయనీయంగా మారుతున్నది. తెలంగాణ యువకుల పోరాట స్ఫూర్తికి, కదం తొక్కిన విద్యార్థి లోకానికి సబ్బండవర్గాలు అండగా నిలబడితే కాంగ్రెస్ అధినేత్రిగా సోనియాగాంధీ తీసుకున్న నిర్ణయంతోనే ఆరు దశాబ్దాల రాష్ట్ర ఆకాంక్ష సాకారమైంది. రాజకీయంగా ఎంతో నష్టపోతామన్న స్పష్టమైన అవగాహన ఉన్నప్పటికీ, తెలంగాణను విముక్తి చేయడానికి సోనియాగాంధీ చూపించిన తెగువ, పార్లమెంటు ఉభయసభల్లో జరిగిన రచ్చ అంతటినీ నేడు తెలంగాణ ఉద్యమకారులకు, సబ్బండవర్గాలకు కొత్తగా గుర్తు చేయాల్సిన అవసరంలేదు. అయితే ఆ తరువాత జరిగిన పరిణామాలే తెలంగాణలోని బుద్ధిజీవులను, విద్యావంతులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని, మన నీళ్లు తెలంగాణ దుక్కులు తడుపుతాయని, మన నిధులు మన అభివృద్ధికి అందుతాయని, నిరుద్యోగ రక్కసి నుంచి తెలంగాణ యువతకు విముక్తి లభిస్తుందని ఎంతో సంబరపడినం. కానీ నేటి పాలకులు రాష్ట్రంలోని అన్ని రంగాల్లోనూ విధ్వంసాన్ని సృష్టించారు. పదవులు, భూములు, సంపద అంతటినీ అన్నింటినీ కుటుంబానికే దోచిపెట్టాలనే సంకుచిత నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో ఈ తొమ్మిదేండ్లలోనే తెలంగాణ దశాబ్దాల వెనుక్కు పోయింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పూర్తిచేయడానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలోనే రూ. 38వేల కోట్ల అంచనావ్యయంతో మొదలుపెట్టి, ముఖ్యమైన పనులను చాలావరకు పూర్తి చేశారు. స్వరాష్ట్రంలో ప్రాణహిత-చేవెళ్ల డిజైనును కాళేశ్వరం పేరుతో మార్చిన కేసీఆర్ ఇంచుమించు అదే ఆయకట్టు సాగు విస్తీర్ణానికి అంచనావ్యయాన్ని రూ. 1,49,131కోట్లకు పెంచారు. ఆ డిజైనులో 40శాతం పనులు కూడా క్షేత్రస్థాయిలో పూర్తి కాకున్నా, ఇప్పటికే రూ. 85వేల కోట్ల చెల్లింపులు చేశారు. ఒక ఎకరం భూమిని కాళేశ్వరం కాలువల ద్వారా సాగు చేయడానికి రూ. 45వేలు ఖర్చు అవుతుందని 'కాగ్' లెక్కలు చెబుతున్నాయి. కాళేశ్వరం నిర్వహణకు రూ. 25వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని కూడా తేల్చి చెబుతున్నాయి. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేసి, కాలువల ద్వారా పొలాలకు నీరందించేదాకా 90 వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా, తొమ్మిదేండ్ల కాలంలో 64వేల ఎకరాలను సేకరించింది. ఇప్పటి దాకా చేసిన ఖర్చు అంతా వివిధ మార్గాల్లో అప్పులు చేసి, తెలంగాణేతర కాంట్రాక్టర్లకు చెల్లింపుల ద్వారా కల్వకుంట్ల కుంటుంబం కమీషన్లు దండుకున్నది ఎంతో తెలంగాణ ప్రజలకు కండ్లముందే ఉంది. కాళేశ్వరం కోసం చేసిన అప్పులు, దానికి చెల్లించాల్సిన మిత్తీలు, ఆ ప్రాజెక్టు నిర్వహణ కోసం చేయాల్సిన వ్యయం అంతా కలిసి తెలంగాణ భావి తరాలను తాకట్టు పెట్టే దుస్థితికి చేరుస్తున్నాయి. దీనికి దీర్ఘకాల ప్రయోజనాలపై దృష్టిలేని కేసీఆర్ కారణం కాదా? తెలంగాణ ఏర్పాటైన ఈ తొమ్మిదేండ్లలో రాష్ట్ర బడ్జెట్ రెండింతలు పెరిగితే, అప్పులు మాత్రం ఐదింతలు పెరిగాయి. ఈ ఆందోళనకర పరిస్థితికి ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతి, అసమర్థత, బాధ్యతారాహిత్యం కారణమని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, ఆయన వందిమాగధులు మాత్రం ఎదురుదాడికి దిగుతున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు చేసేనాటికి అంటే 2014 జూన్ 2 నాటికి తెలంగాణ రాష్ట్ర అప్పులు రూ. 72,568కోట్లు. 2023 నాటికి అవి రూ. 3,66,306కోట్లకు పెరిగాయి. అంటే ఈ తొమ్మిదేండ్లలో 505 శాతం అప్పుల భారాన్ని తెలంగాణ ప్రజలపై మోపినట్టుగా రిజర్వు బ్యాంకు లెక్కలు తేల్చిచెబుతున్నాయి. రాష్ట్రాల ఆర్థికస్థితులు - బడ్జెట్ల అధ్యయనం నివేదిక పేరిట రిజర్వుబ్యాంకు విడుదల చేసిన లెక్కల ప్రకారం ఏటేటా అప్పులు ఇలా పెరిగాయి. 2015లో రూ. 72,658 కోట్ల అప్పులు ఉంటేబీ 2016లో రూ. 90,523 కోట్లకుబీ 2017లో రూ. 81,820కోట్లకుబీ 2018లో ఏకంగా రెట్టింపు అంటే రూ. 1,60,296కోట్లకు పెరిగింది. 2019లో రూ. 1,90,202 కోట్లకుబీ 2020లో రూ. 2,25,418కోట్లకుబీ రూ. 2021లో 2,71,259కోట్లకుబీ 2022లో రూ. 3,14,135కోట్లకు పెరిగితే 2023లో రూ. 3,66,306 కోట్లకు చేరుకుంది. వివిధ కార్పొరేషన్ల ద్వారా చేసిన అప్పులు, భూముల అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం కూడా కల్వకుంట్ల కుటుంబ ధనదాహానికి సరిపోలేదు. తెలంగాణ రాష్ట్ర స్థూల ఆదాయంలో అప్పులు 28శాతానికి చేరుకున్నాయి. ఈ అప్పులకు మిత్తీల రూపంలో, ఈ తొమ్మిదేండ్లలో రూ. 1,12,511కోట్లను రాష్ట్ర ఖజానా నుంచి చెల్లించారు. ఈ తొమ్మిదేండ్లలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన 2,93,648 అప్పుల్లో రూ. 1,12,511 కోట్లు మిత్తీలకే చెల్లిస్తే అభివృద్ధి పనులకేమి ఖర్చు చేశారో అవగతమవుతోంది. 2014-15 ఆర్థిక సంవత్సరానికి రూ. 5,227కోట్లు అప్పులకు మిత్తీలకు చెల్లించాల్సి వస్తే, ఇప్పటి ఆర్థిక సంవత్సరమైన 2022-23 నాటికి అది రూ. 18,911 కోట్లకు పెరిగింది. ఈ స్థాయిలో బడ్జెట్ కానీ, తలసరి ఆదాయం కానీ పెరగడం లేదు. కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు మాత్రం అపరిమితంగా పెరిగాయి. ఇది 2014లోనూ, 2018లోనూ వారు ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్ లనుబట్టి తెలుస్తున్నది. ఎన్నో ఆకాంక్షల ఫలితమైన తెలంగాణ ఇలాంటి పాలకుల చేతుల్లో చిక్కుకొని విలవిల్లాడుతున్నది.

# చైనాపై అమెరికా సరికొత్త ప్రచార దాడి!



గతంలో సోవియట్ యూనియన్ ఉన్నపుడు దానితో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవు. కమ్యూనిజం విస్తరణను అడ్డుకొనే పేరుతో ప్రచ్ఛన్న యుద్ధం పేరుతో సాగించిన ప్రత్యక్ష ప్రచార దాడిలో భాగంగా సోషలిజం, కమ్యూనిజం వ్యతిరేకతను రెచ్చగొట్టారు. సోషలిజమే మెరుగైనది, పెట్టుబడిదారీ విధానం విఫలమైంది అనే భావన రోజురోజుకీ బలపడుతోంది. అందువలన పాతబడిన కమ్యూనిస్టు వ్యతిరేక అస్త్రాన్ని ప్రధానంగా ప్రయోగించాలని అమెరికా ప్రయత్నిస్తున్నది. పెట్టుబడిదారీ విధానాన్నే అస్త్రంగా మార్చి అమెరికాను దెబ్బ తీసేందుకు చైనా ఎలా ప్రయత్నిస్తున్నదో చూడండి, మన పెట్టుబడులనే మన నాశనానికి వాడుతున్నది-అంటూ అమెరికాలో విశ్లేషకులు కొందరు అక్కడి పాలక వర్గాన్ని హెచ్చరించారు. ఇది ఒకరిద్దరి అభిప్రాయం అనుకుంటే పొరపాటు. అమెరికాలో పెట్టుబడిదారీ విధానం మీద తలెత్తిన ఆగ్రహాన్ని పక్కదారి పట్టించేందుకు అక్కడి పాలకవర్గ మేధావులు ముందుకు తెచ్చిన సరికొత్త ప్రచారదాడిలో అదొక అస్త్రం. అదే విధంగా అమెరికా స్కూళ్లలో చైనా ప్రవేశించి కమ్యూనిస్టు పాఠాలు చెబుతున్నదని ఆధారంలేని ఆరోపణలతో ఒక నివేదికను విడుదల చేశారు. ఈ రెండూ అక్కడి పాలకవర్గంలో ఉన్న చైనా వ్యతిరేకత, కమ్యూనిస్టు వ్యతిరేకతను జనం మెదళ్లలోకి ఎక్కించే ప్రయత్నం కనిపిస్తున్నది. విశ్లేషకుల కథన సారం ఇలా ఉంది. "ప్రపంచ పెట్టుబడిదారీ విధానానికి కమ్యూనిస్టు సిద్ధాంత మార్గదర్శకత్వంలో పని చేసే చైనా నుంచి ముప్పు తీవ్రం అవుతున్నది. అందువలన దానితో ఆర్థిక లావాదేవీలను పున: విశ్లేషణ చేసుకోవాల్సిన అత్యవసరం ఎప్పటి కంటే మరింత పెరిగింది. అమెరికా పెట్టుబడులతో అపార సంపదను చైనా పోగేసుకుంది. మన స్వంత పెట్టుబడిదారీ వ్యవస్థను మన వ్యతిరేక ఆయుధంగా మార్చింది. పెన్షన్ నిధులు, ఇతర మార్గాల ద్వారా దాదాపు పది కోట్ల మంది అమెరికన్లు తమకు తెలియకుండానే తమను దెబ్బతీసే ఆర్థిక ప్రత్యర్థి చైనాలో పెట్టుబడులు పెట్టారు. ప్రపంచాధిపత్యం కోసం చూస్తున్న దాని మిలిటరీ బలపడేందుకు అవకాశం కల్పించారు. ఆర్థిక సరళీకరణను ప్రారంభించిన 1978 నుంచి చైనా ఒక పద్దతి ప్రకారం పశ్చిమ దేశాల పెట్టుబడి మార్కెట్లను లక్ష్యంగా చేసుకుంది. చైనా కమ్యూనిస్టు పార్టీపై అమెరికా పార్లమెంటు ఏర్పాటు చేసిన సెలెక్ట్ కమిటీ ముందు సాక్ష్యమిచ్చిన పెట్టుబడి మార్కెట్ల భద్రతా కమిషనర్ రోజర్ రాబిన్సన్ మాట్లాడుతూ "పరాకుగా ఉన్న అమెరికా చైనా కమ్యూనిస్టు పార్టీ నియంత్రణలో ఉన్న ఐదు వేల కంపెనీల్లో లక్షల కోట్ల డాలర్లను పెట్టుబడులుగా పెట్టేందుకు సాధారణ అమెరికన్లను అనుమతించింది. ప్రపంచమంతటి నుంచి చైనా వచ్చే పెట్టుబడుల్లో అరవైశాతం డాలర్లు అమెరికా వనరుల నుంచే ఉన్నాయి గనుక అవి నిలిచిపోతే అక్కడి ఆర్థికరంగం పూర్తిగా దెబ్బతిని చైనా ప్రభుత్వానికి ముప్పు ఏర్పడుతుంది. పెట్టుబడులు పెట్టినందుకు దోహదం చేసిన బ్లాక్‌రాక్ వంటి అగ్రశ్రేణి ఆస్తుల నిర్వహణ సంస్థలు ఇప్పుడు సాకులు చెబుతున్నాయి. అమెరికా పర్యావరణ, సామాజిక, పాలన ప్రమాణాలను పక్కన పెట్టి పెట్టుబడులు పెట్టాయి. ఇలాంటి కంపెనీలు వాటిని గట్టిగా పాటించి ఉంటే చైనా కంపెనీలకు పెట్టుబడులు వెళ్లేవి కాదు. ప్రపంచంలోని ఏ దేశంలోనూ పెట్టనన్ని పెట్టుబడులను బ్లాక్‌రాక్ కంపెనీ సిఇఓ లారీ ఫింక్ ప్రవహింపచేశాడు. పెట్టుబడి సంస్థలు చైనాలో పెట్టుబడులు పెడితే సంభవించే ఆపదల గురించి పట్టించుకోకపోగా పైకి కనిపించినంత చెడ్డగా చైనా సంస్థలు లేవని యుబిఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ సంస్థ వంటివి చెప్పాయి. చైనా మీద ఆధారపడితే తలెత్తే ముప్పును తొలగించుకొనేందుకు, నూతన సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేసేందుకు జి7 దేశాల కూటమి పూనుకుంది. అంతేకాదు అమెరికా స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లలో ఉన్న చైనా కంపెనీలను జాబితా నుంచి తొలగించాలి, రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి. చైనా కంపెనీలకు రుణాలు ఇచ్చే సంస్థలను నిషేధించాలి" అని అన్నారు. డాలర్ల రూపంలో ఇస్తున్న చైనా ప్రభుత్వ బాండ్ల మీద నిషేధం విధించాలి. గతంలో సోవియట్ ముప్పును వమ్ము చేసేందుకు అనుసరించిన ఆర్థిక పద్దతులను ఇప్పుడు చైనా మీద ప్రయోగించాలి. మనం దీర్ఘకాలంగా ప్రేక్షకుల మాదిరి ఉన్నాం, మన పెట్టుబడిదారీ వ్యవస్థను నియంత్రించేందుకు ఇది సరైన తరుణం. " అమెరికా గడ్డ మీద, వెలుపలా చైనా నిరంతర నిఘాను ఉపేక్షించరాదని ఆగస్టు మొదటి వారంలో జరిగిన పార్లమెంటు సెలెక్ట్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన రిపబ్లికన్ పార్టీ ఎంపీ మైక్ గాలఘర్ డిమాండ్ చేశాడు. ఇప్పుడే మేల్కొన్నామని కూడా అన్నాడు. దానిలో భాగంగా ప్రపంచమంతటా రహస్య పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసిందని ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే. చైనాలో ప్రైవేటు కంపెనీలంటూ లేవు, ప్రతి ఒక్కరూ, ప్రతిదీ, ప్రతి సంస్థ నీ జిన్‌పింగ్ కోరుకున్నదాని ప్రకారమే ఉంటుందని గాలఘర్ ఆరోపించాడు. చైనాలో పెట్టుబడులపై పరిమితులను మరింతగా విస్తరించాలని జో బైడెన్‌ను గాలఘర్ కోరాడు. ఉత్తరువుల ద్వారా వాటిని వెంటనే అమల్లోకి తేవాలంటూ ఒక లేఖను కూడా రాశాడు. ప్రభుత్వ పెట్టుబడులకే పరిమితం గాకుండా ప్రైవేటు పెట్టుబడుల మీద ఆంక్షలు విధించాలని కోరాడు. చైనా మిలిటరీ కంపెనీలకు మన పెట్టుబడులు తరలటం అంటే మన నాశనానికి మనమే సహకరించినట్లు అవుతుందన్నాడు. చైనా బాండ్లు, కంపెనీల వాటాల్లో 1.1లక్షల కోట్ల డాలర్లు, ప్రైవేటు పెట్టుబడిదారులు 20 వేలకోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు పేర్కొన్నారు. దీనిలో ఎక్కువ భాగం చైనా మిలిటరీతో సంబంధాలున్న కంపెనీలలో ఉందని ఆరోపించాడు. చైనాతో ఘర్షణకు దిగాల్సి వస్తే మనం భూమ్యాకాశాలను కదిలించాల్సి ఉంటుందని, ఎంతో వినాశకరంగా ఉంటుందని అన్నాడు. అమెరికా నిషేధిత జాబితాలో ఉంచిన చైనా కంపెనీల్లో పెట్టుబడులు ఎందుకు పెట్టారంటూ బ్లాక్‌రాక్, ఎంఎస్‌సిఐ కంపెనీలకు సెలెక్ట్ కమిటీ అడిగిన సంజాయిషీకి తాము చట్ట ప్రకారమే తమ వాణిజ్య పద్దతుల్లో భాగంగానే పెట్టుబడులు పెట్టినట్లు ఆ కంపెనీలు చెప్పాయి. ఇలా సాగిన విశ్లేషణలు, పార్లమెంటరీ కమిటీ చైనా మీద చేసిన విచారణ అంతా అమెరికా ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలకు, రాజకీయంగా ప్రపంచంలో తింటున్న ఎదురుదెబ్బలకు కారణం చైనా అని తమ జనాన్ని నమ్మించేయత్నం తప్ప మరొకటి కాదు. గతంలో సోవియట్ యూనియన్ ఉన్నపుడు దానితో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవు. కమ్యూనిజం విస్తరణను అడ్డుకొనే పేరుతో ప్రచ్ఛన్న యుద్ధం పేరుతో సాగించిన ప్రత్యక్ష ప్రచార దాడిలో భాగంగా సోషలిజం, కమ్యూనిజం వ్యతిరేకతను రెచ్చగొట్టారు. సోషలిజమే మెరుగైనది, పెట్టుబడిదారీ విధానం విఫలమైంది అనే భావన రోజురోజుకీ బలపడుతోంది. అందువలన పాతబడిన కమ్యూనిస్టు వ్యతిరేక అస్త్రాన్ని ప్రధానంగా ప్రయోగించాలని అమెరికా ప్రయత్నిస్తున్నది. అమెరికా స్కూళ్లలో పెద్ద ఎత్తున ప్రవేశిస్తున్న చైనా వాటిని కమ్యూనిస్టు ప్రచారానికి అడ్డాలుగా మారుస్తున్నదని విద్యా పరిరక్షక తలిదండ్రుల కమిటీ(పిడిఇ) పేరుతో ఉన్న సంస్థ తాజాగా ఒక నివేదికలో ఆరోపించింది. అమెరికాలో స్కూళ్లు పన్నెండవ తరగతి(మన దగ్గర ఇంటర్ మీడియెట్) వరకు బోధిస్తాయి. తమ దేశ తత్వవేత్త కన్ఫ్యూసియస్ పేరుతో వందకు పైగా కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో తరగతులను నిర్వహించేందుకు అమెరికా ప్రభుత్వ అనుమతుల మేరకే చైనా ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నది. అయితే అమెరికా సాంకేతిక పరిజ్ఞానాన్ని తస్కరించేందుకు, తమకు ఏజంట్లుగా పనిచేసే వారిని ఎంచుకొనే కేంద్రాలుగా మార్చుతున్నదంటూ ఆరోపిస్తూ ఇటీవల అమెరికా ఎఫ్‌బిఐ ఒక నివేదికను వెల్లడించింది. చైనా జాతీయ ఇంటెలిజెన్స్ చట్టంలో చైనా పౌరులు ఎక్కడ నివశిస్తున్నప్పటికీ తమ మాతృభూమి కోసం కళ్లు, చెవులుగా పని చేయాలని చెప్పిందని, అందువలన అమెరికాతో సహా విదేశాల్లో ఉన్న చైనా జాతీయులందరూ గూఢచర్యానికి పాల్పడుతున్నారంటూ గతేడాది సిఐఏ మాజీ అధికారి శామ్ ఫడీస్ ఒక తర్కాన్ని ముందుకు తెచ్చాడు. ఇదంతా తప్పుడు ప్రచారంలో భాగమే అన్నది స్పష్టం. అదే సూత్రం ప్రతి దేశ పౌరులకు వర్తిస్తుంది. అందరినీ అలాగే చూసేట్లైతే ఎవరూ వేరే దేశానికి వెళ్లే అవకాశం ఉండదు. అలాంటి కేంద్రాలన్నీ గూఢచర్యానికి పాల్పడుతున్నట్టు అమెరికా చేసే వాదన అవాస్తమే అయినప్పటికీ మాటవరసకు నిజమే అనుకుందాం. అలాంటప్పుడు అమెరికా సర్కార్ లేదా అక్కడి సంస్థలు మన దేశంతో సహా ప్రపంచంలో అనేక చోట్ల విద్యా సంస్థలతో సంబంధాలు, అధ్యయన కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి, వారాలు , నెలల తరబడి మన వారిని అమెరికా ఆహ్వానిస్తున్నాయి. వాటన్నింటినీ సిఐఏ గూఢచార కేంద్రాలుగా పరిగణించాలా ?

# అమెజాన్ పరిరక్షణ

వాతావరణ సంక్షోభం తీవ్రంగా ముంచుకొస్తున్న తరుణంలో అమెజాన్ అడవుల పరిరక్షణ కోసం దక్షిణ అమెరికా దేశాలు ఒక ఒప్పందానికి రావడం ఆహ్వానించదగిన పరిణామం. బ్రెజిల్‌లోని బెలెమ్ నగరంలో సమావేశమైన ఈ దేశాల నేతలు అమెజాన్ పరిరక్షణ కోసం ఒక కూటమిగా వ్యవహరించాలని నిర్ణయించడం ఒక ముందడుగుగా చెప్పవచ్చు. నిజానికి అమెజాన్ కోపరేషన్ ట్రీటీ ఆర్గనైజేషన్ (ఎసిటిఓ) పేరుతో ఈ దేశాలు కొన్ని దశాబ్దాల క్రితమే ఒక కార్యాచరణను రూపొందించుకున్నప్పటికీ అడుగుముందుకు పడలేదు. 14 సంవత్సరాలుగా ఈ దేశాలు ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. దీనిని బట్టే అమెజాన్ విధ్వంసం ఏ స్థాయిలో జరిగిఉంటుందో అర్థం చేసుకోవచ్చు. బ్రెజిల్ నూతన అధ్యక్షుడు లూలా డసిల్వా చొరవతో జరిగిన తాజా సమావేశంలో కొన్ని భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ అమెజాన్ అడవుల పరిరక్షణ విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం కావడం, దాని కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించడం, ఈ కృషికి కలిసి రావాలని అమెరికాతో సహా ఇతర ధనిక దేశాలను సంయుక్తంగా కోరడం వంటి అంశాలు పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో కీలకంగా మారనున్నాయి. ఏడాదికి సగటున 3,800 చదరపు మైళ్ల అమెజాన్ అడవి విధ్వంసానికి గురవుతోంది. గత శతాబ్ద కాలంలో 20 శాతం ఈ అడవుల విస్తీర్ణం తగ్గింది. ఫలితంగా మూలవాసులైన స్థానిక తెగల ప్రజల ఉనికి సైతం ప్రశ్నార్థకంగా మారింది. లూలాకు ముందు బ్రెజిల్ అధ్యక్షుడిగా ఉన్న బోల్సనారో కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి పెద్ద ఎత్తున అమెజాన్ విధ్వంసానికి పాల్పడ్డారు. అభివృద్ధి పేరుతో ఆయన అటవీభూమిలో విచ్చలవిడిగా మైనింగ్ కార్యక్రమాలకు అనుమతిచ్చారు. 1970వ దశకం నుండి ఉన్న పర్యావరణ చట్టాలను నీరుగార్చారు. ఆయన నాయకత్వంలోని చివరి ఏడాది (2022)లోనే 50 లక్షల ఎకరాల్లోని అడవులను నరికివేశారంటే ఏ స్థాయిలో విధ్వంసం సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఈ నరికివేత ప్రభావం బ్రెజిల్‌పై తీవ్రంగానే పడింది. అతివృష్టి, అనావృష్టులతో ఆ దేశం అతలాకుతలమైంది. ఈ ఏడాది జనవరిలో అధికారం చేపట్టిన లూలా మైనింగ్‌ను నియంత్రించడంతో పాటు, స్థానిక ప్రజలను చైతన్యం చేయడం ద్వారా నరికివేత వేగానికి కళ్లెం వేయగలిగారు. 2030 నాటికి అమెజాన్ నరికివేతను నూరుశాతం అరికట్టాలని లక్ష్యంగా ప్రకటించారు. బెలెమ్ నగరంలో జరిగిన దక్షిణ అమెరికా దేశాల సమావేశ ప్రారంభంలో భద్రమైన భవిష్యత్‌కోసం అమెజాన్‌ను కాపాడుకుని తీరాల్సిందేనన్న లూలా ఉద్ఘాటన వాతావరణ మార్పులపై ఆయన నిబద్ధతకు నిలువెత్తు దర్పణం పడుతోంది. భూ గోళపు ఊపిరితిత్తులుగా ప్రసిద్ధి కెక్కిన అమెజాన్ అడవుల్లో 30 లక్షల రకాల జంతు జాతులు, 2,500 రకాల వృక్ష జాతులు ఉన్నాయి. భూమి మీద ఉన్న వృక్ష జాతుల్లో మూడవ వంతు ఈ అడవుల్లోనే ఉన్నాయి. 'ఇంటర్ గవర్నమెంటల్ సైన్స్ - పాలసీ ప్లాట్‌ఫామ్ ఆన్ బయో డైవర్సిటీ అండ్ ఎకో సిస్టమ్ సర్వీసెస్ -ఐపిబిఇఎస్ ) నివేదిక ప్రకారం అమెజాన్ విధ్వంసం కారణంగా పది లక్షల జంతుజాతుల ఉనికి ప్రమాదంలో పడింది. వీటిలో కొన్ని ఇప్పటికే కనపడకుండా పోయాయి.

ఈ పరిణామం ఇదే మాదిరి కొనసాగితే భూమిమీద జీవరాశి ఉనికే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. అందుకే మానవుడితోపాటు సమస్త జీవజాల మనుగడకు అమెజాన్ పరిరక్షణ అత్యంత కీలకం. అయితే, లాభాపేక్షతో కార్పొరేట్లు విచ్చలవిడిగా అడవుల విధ్వంసానికి పాల్పడుతున్నారు. మనుగడ కోసం అమెజాన్ అడవులపైనే ఆధారపడిఉన్న దేశాల అంతర్గత వ్యవహారాల్లో తరచూ జోక్యం చేసుకుంటూ, రాజకీయంగా, ఆర్థికంగా పెత్తనం చెలాయించే అమెరికా అడవులను ధ్వంసం చేస్తున్న కార్పొరేట్లకే అండగా నిలుస్తోంది. స్థానిక రాజకీయ నాయకులను లొంగదీసుకుని వారికి అనుకూలంగా చట్టాలు చేయించడంతో పాటు, ఆయుధాలనూ సరఫరా చేస్తోంది. ఇంధన వనరుల అన్వేషణ, వినియోగం వంటి ఒకటి, రెండు అంశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ అడవుల పరిరక్షణ విషయంలో దక్షిణ అమెరికా దేశాలు తమ నిర్ణయాన్ని గట్టిగానే వినిపించాయి. ఇప్పుడు సమావేశం జరిగిన బెలెమ్ నగరంలోనే 2025లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో వాతావరణ మార్పులపై కీలక సమావేశం జరగనుంది. మిగిలిన ప్రపంచదేశాలు తాజా నిర్ణయాల స్ఫూర్తిని అందుకుని ఆ సమావేశంలో ఎలా ప్రతిస్పందించనున్నాయో చూడాల్సిఉంది.

## అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉక్కు పాదం



జవహర్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి) : మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ పెట్రేగిపోతున్న భూకబ్జాదారులు. జవహర్ నగర్ 6 వేల ఎకరాల విస్తీర్ణం ఉండగా అందులో ఎప్పుడు.. ఎక్కడ.. ఏం జరుగుతుందో ? తెలుసుకోలేని పరిస్థితి.జవహర్ నగర్ లోని సుక్కమ్మకుంట మరియు బీరప్ప గడ్డ లోని ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలుసుకున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్. రెవెన్యూ సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి చట్టబద్ధంగా వాటిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ నిధిని కొల్లగొడుతున్న అక్రమార్కులకు గుణపాఠం నేర్పుతు ప్రభుత్వ భూములను సంరక్షించారు. ఆర్.ఐ విశ్వనాథ్ మాట్లాడుతూ " పలుమార్లు హెచ్చరించిన అక్రమ నిర్మాణాలకు పాల్పడుతూనే ఉన్నారు. ఇకమీదట అక్రమాలను ఉపేక్షించబోయేది లేదంటూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమ నిర్మాణం జరిపిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టడానికైనా వెనుకకుపోమని మీడియా ముఖంగా తెలిపారు".అక్రమాలపై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకుంటున్న ఆర్.ఐ. విశ్వనాథ్ ని ప్రజలు ప్రశంసలతో కొనియాడారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహాన్ని సందర్శించిన తాహాసిల్దార్



బోనకల్ ఆగస్టు 10 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని బుధవారం మహాత్మ జ్యోతిరావు పూలే వసతిగృహంలో ప్రమాదవశాత్తు గాయాల పాలైన విద్యార్థి అరవింద్ ని గురువారం ఖమ్మం నిమ్స్ హాస్పటల్లో తాహాసిల్దార్ పున్నం చందర్ సందర్శించి విద్యార్థి యొక్క ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసు కున్నారు.అనంతరం స్థానిక వసతి గృహాన్ని రెవెన్యూ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ విద్యార్థులతో మాట్లాడుతూ వసతి గృహంలో ఎవరు ఎటువంటి పనులు చేయకుండా,చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. అనంతరం ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మళ్లీ వసతి గృహంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. పిల్లలను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత పాఠశాల ఉపాధ్యాయులకు ఉన్నదని, విద్యార్థులపై ఎవరైనా నిర్లక్ష్యం చేయరాదని, మరల ఈ విధంగా జరిగినచో వారిపై చర్యలు తీసుకొనబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిదావర్ గూగులోత్ లక్ష్మణ్, సర్వేయర్ సత్యనారాయణ, అసిస్టెంట్ ప్రిన్సిపల్ భవాని, హాస్టల్ వార్డెన్ తదితరులు ఉన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ ప్రతిఒక్కరికి ఉండాలి :రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతప్రభాకర్



సంగారెడ్డి,ప్రజాపాలన ప్రతినిధి: వాహనాలు నడిపేవారు ప్రతిఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతప్రభాకర్ కోరారు. సంగారెడ్డి మండలం, పట్టణం, కొండాపూర్ మండలానికి చెందిన యువతీ యువకులకు గురువారం సంగారెడ్డిలోని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో మూడువందల యాభై మందికి లర్నింగ్ లైసెన్స్ లను చింతప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ... మంచి ఆలోచనతో ఉచితంగా లైసెన్స్ పంపిణీ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ విజయేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నర్సింలు, జడ్పిటిసిలు, సర్పంచులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో మృదువైన జుత్తుకు ప్యారషూట్ కోకోనట్ ఆయిల్‌తో సంరక్షణ



మేడిపల్లి, ఆగస్టు 10 (ప్రజాపాలన ప్రతినిధి) :వర్షాకాలంలో కేశ సంరక్షణమృదువైన జుత్తు,చింపిరి నియంత్రణ కోసం అలోవెరా, కోకోనట్ ప్రయోజనాల గురించి మారికో లిమిటెడ్ చీఫ్ ఆర్ డి ఆఫీసర్ డాక్టర్ శిల్పా వోరా తెలియజేశారు. వర్షాలు మన జుట్టును చిట్లిపోయి, నిస్తేజంగా ఉండేలా చేస్తాయి. అయితే ప్రకృతి మనకు పుష్కలంగా పోషకాహార పదార్థాలను అందించింది. ఈ పదార్థాలలో కొన్ని అవి కలిపి ఉన్నప్పుడు మన జుట్టుకు అద్భుతాలు చేయగలనని, అటువంటి సమ్మేళనం కొబ్బరి దాని పోషక లక్షణాలు, అలోవెరా దాని తేమ ప్రయోజనాలు ఇలాంటివి మారికో లిమిటెడ్ చీఫ్ ఆర్ అండ్ డి ఆఫీసర్ డా. శిల్పా వోరా – మీకు మృదువైన, పోషణనిచ్చే జుట్టును అందించి, చింపిరి నియంత్రణలో సహాయపడే ఒక అసాధారణ కలయిక గురించిన వివరాలను మీతో పంచుకుంటున్నారు.అలోవెరా శక్తి ఔషధ, సౌందర్య ప్రయోజనాల కోసం కలబంద శతాబ్దాలుగా ఉపయోగించబడుతోంది. చర్మానికి అది అందించే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలుసు, అయితే జుట్టు కోసం ఇది చేసే అద్భుతాల గురించి చాలామందికి తెలియదు. అలోవెరాను మీ తలపై అప్లై చేసినప్పుడు, అలోవెరా నెత్తిమీద చర్మం చుట్టూ ఒక రక్షిత పొరను ఏర్పరుస్తుంది. పర్యావరణ నష్టం నుండి తేమను కాపాడుతుంది, జుట్టు పొడవునా రాస్తే, ఇది ప్రతి కొనను మృదువుగా చేయడం ద్వారా అవి చిట్లిపోవడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.కలబంద, కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ కలిపినప్పుడు, ఇది డైనమిక్ ద్వయం అవుతుంది. ఇది చింపిరిని తగ్గించడానికి శక్తివంతమైన శిరోజ సంరక్షణ పరిష్కారాన్ని అందిస్తుంది. మీకు దినుసుల మిశ్రమాన్ని తయారు చేయడం ఇబ్బందికరంగా అనిపిస్తే, మీరు అలోవెరాతో సుసంపన్నమైన విశ్వసనీయమైన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ బ్రాండ్‌ను ఎంచుకోవచ్చు. పారాచూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరాతో సమృద్ధిగా ఉండే పోషకమైన హెయిర్ ఆయిల్. ఇది చింపిరిని ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. మృదువైన, పోషకమైన జుట్టును అందిస్తుంది. ఈ హెయిర్ ఆయిల్ తేలికైనది, జిగటగా ఉండదు. ఇది వర్షాకాలంలో మీ రోజువారీ జుట్టు సంరక్షణ దినచర్యకు ఒక కచ్చితమైన అదనపు జోడీగా ఉంటుంది. నాణెం పరిమాణంలో కూడా ఈ హెయిర్ ఆయిల్ ను మీ జుట్టుకు అదనపు పోషణ, మృదుత్వాన్ని అందించడానికి ఉపయోగించవచ్చు, అదే సమయం లో ఇది చింపిరిని దూరంగా ఉంచుతుందని డాక్టర్ శిల్పా వోరా తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం



చేవెళ్ల ఆగస్టు 10,(ప్రజాపాలన): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీ ఖాన్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ హాజరయ్యారు.చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ లో చురుకుగా ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తున్న మూడు సింహాలు గా పేరొందిన సున్నపు వసంతం,పామేనా భీమ్ భారత్,షాబాద్ దర్శన్ లు మాట్లాడుతూ.... చేవెళ్ల ఎప్పటికీ కాంగ్రెస్ కంచుకోటగా కొనసాగేదని పార్టీలు మారిన దరిద్రులకు 10 సంవత్సరాలుగా టికెట్ ఇస్తుంటే కాంగ్రెస్ లో గెలిచి ఇతర పార్టీలో కలుస్తున్నందుకే కాంగ్రెస్ పార్టీ వెనక జిక్కిందని,స్థానికంగా ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉండి పనిచేస్తున్న మా ముగ్గురి కి తప్ప బయటి వ్యక్తులకు ఎవరికి టికెట్ ఇవ్వరాదని బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తుత్తి స్కీములు పెట్టి ప్రజలను మభ్యపెడుతుందని,కాంగ్రెస్ పార్టీలో గెలిచి బిఆర్ఎస్ లో విలీనమైన చేవెళ్ల ఎమ్మెల్యే ఒక పెద్ద దద్దమ్మ అని,కెసిఆర్ కుటుంబ పాలన ఎలాగైతే కొనసాగుతుందో కాలే యాదయ్య అదే విధంగా కుటుంబ పాలన కొనసాగిస్తున్నాడని మండిపడ్డారు.ఈ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలు ప్రజల కు క్లుప్తంగా అర్థమయ్యేలా వివరించి కాంగ్రెస్ పార్టీని బలపరుస్తామని, కాంగ్రెస్ పార్టీ ఏ సమావేశం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులకు జ్వరం వచ్చి ఇంట్లో పండుకుంటున్నారని,ఈసారి నుండి చేవెళ్ల కాంగ్రెస్ కంచుకోటగా కొనసాగించి చూపిస్తామని అన్నారు.సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ.... ఇక్కడ కొంతమంది పెద్ద రాజకీయ నాయకులు రెండు పార్టీలలో ఉండి ఎప్పుడు కూడా మంత్రి సీటు చేజారనివ్వకుండా దక్కించుకుంటున్నారని,స్థానికంగా ఉన్న ఈ ముగ్గురికి తప్ప బయట నుండి వచ్చిన కొత్త వ్యక్తులకు టికెట్ ఇవ్వడం కుదరదని తెలిపారు.ఈ కార్యక్రమంలో.... మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,టిపిసిసి జనరల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి,ఎంపీటీసీ గుండాల రాములు,సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మధుసూదన్ గుప్తా,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంటారెడ్డి,మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సుశాంత్,చేవెళ్ల నియోజకవర్గం ఎంపీటీసీలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## నీ స్థాయి తెలుసుకొని మాట్లాడితే మంచిది: బంధం శీను లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు



బోనకల్ ఆగస్టు 10 ప్రజా పాలన ప్రతినిధి: నీ స్థాయిని తెలుసుకొని మాట్లాడితే మంచిది బంధం శ్రీను లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని,దళిత బంధు పేరుతో మాదిగ పల్లెల్లో బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదనీ సునీల్ మాదిగ ఆయనపై మండిపడ్డారు. మండల కేంద్రంలో గురువారం ఎం ఎస్ పి మధిర ఇంచార్జ్ కోట హనుమంతు రావు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ దళిత బంధు పేరుతో మండలంలో మాదిగ పల్లె నందు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బంధం శీను మందకృష్ణ మాదిగ పై మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తూ బంధం శీను వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కృష్ణ మాదిగ మధిర లో మాదిగ ఎమ్మెల్యే కావాలని మాదిగల కు టికెట్ అవకాశం వస్తే గెలిపించి తీరుతామని, మధిర టికెట్ బొమ్మెరకు వస్తే గెలిపిస్తానని, అక్కడ బట్టితో సంబంధాలు ఉంటాయని మాట్లాడి మధిర లో మాదిగలకు టికెట్ వస్తే గెలిపించుకోవాలని అనుకోవడం తప్పులేదని, కానీ మాదిగలకు అర్హత లేదన్నట్లు బంధం శీను వక్రీకరించి మాట్లాడటం వెనక ఉన్న ప్రధాన పాత్ర కమల్ రాజును గెలిపించాలని ఉద్దేశంతో మాట్లాడిన ప్రతి మాట వెనక తీసుకోవాలని అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు మధిర టికెట్ కేటాయించాలని మాదిగలకు టికెట్ కేటాయిస్తే గెలుపు తధ్యమని, గతంలో కూడా అనేక సమావేశాలలో కృష్ణ మాదిగ గురించి మాట్లాడుతూ వ్యాఖ్యలు చేసినటువంటి సందర్భాలు బంధం శీనుకు చాలా ఉన్నాయని స్థాయి తెలుసుకొని మాట్లాడితే మంచిదని లేనిచో తీవ్ర పరిణామాలు తప్పవని బంధం శ్రీను ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధిచిలక నాగరాజు మాదిగ,మండల ఇంచార్జ్ అశోక్ మాదిగ,ఎం ఎస్ పి సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్న మాదిగ, సీనియర్ నాయకులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుకొండూరి రాజేష్ మాదిగ, మండల నాయకులు బలవంతపు నరసింహ (భీమ్) మాదిగ,మధిర నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ మర్రి కంటి గంగాధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద నాగరాజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నీలి కుల సంఘ భవనానికి స్థలం కేటాయించండి




సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: సంగారెడ్డి, మల్కాపూర్ విభాగం నీలి కుల సంఘ భవనానికి స్థలం కేటయించాలని ఆ సంఘం సభ్యులు రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతప్రభాకర్ ను కోరారు. సంగారెడ్డిలోని చింతప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో ఆయనను నీలి కుల సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందుకుగాను సానుకూలంగా స్పందించిన రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతప్రభాకర్ మాట్లాడుతూ... ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు ప్రదీప్, నక్క నాగరాజు గౌడ్, నీలి కుల సంఘం అధ్యక్షులు నీలి అంజయ్య, ప్రధాన కార్యదర్శి నీలి సుధీర్ కుమార్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, చంద్రయ్య, సంయుక్త కార్యదర్శి విక్రం, నారాయణ మూర్తి, సుదర్శన్, లక్ష్మణ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ గంగుల రసమయి చిత్రపటాలకు క్షీరాభిషేకం



శంకరపట్నం ఆగస్టు 10 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి రేషన్ షాప్ డీలర్లు పాలాభిషేకం నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ పెంచుతూ ఇచ్చిన ఉత్తర్వులకు మండలంలోని రేషన్ డీలర్లు కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించినట్లు తెలియజేశారు.

## కేశవపట్నం పోలీస్ స్టేషన్ ని సందర్శించిన అడిషనల్ డిసిపి



శంకరపట్నం ఆగస్టు 10 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ ని గురువారం కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణ సందర్శించారు. ఎలక్షన్ కొరకు నియమించబడిన పోలీస్ సెక్టార్ ఆఫీసర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో నిర్వహించే విధుల పట్ల తగు సూచనలు చేస్తూ, అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి విధివిధానాలు వివరించారు. స్థానిక సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ సిఐ, కేశవపట్నం ఎస్ఐ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ప్రదర్శన



మధిర ఆగస్టు 10 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు ఆగస్ట 15 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హర్ ఘర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా లో భాగంగా పోస్టల్ సిబ్బంది గురువారం మధిర పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా తిరుగుతూ హర్ ఘర్ తిరంగా... ఘర్ ఘర్ తిరంగా... అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోస్ట్ ఇన్స్పెక్టర్ బాజీ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాలను ఎగరవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జయప్రదం చేసి జాతీయతను చాటాలన్నారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో రూ. 25 జాతీయ జెండాలను విక్రయించడం జరుగుతుందని, జాతీయ జెండాలు కావలసిన వారు తమ సమీపంలోని పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించి కొనుగోలు చేసుకోవాల్సిందిగా కోరారు. ముందుగా మధిర ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్కను ఆయన క్యాంపు కార్యాలయంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ బాజీ బాబా మర్యాద పూర్వకంగా కలిసి జాతీయ జెండాను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ అబూ సాహెబ్, మెయిల్ ఓవర్సీస్ ఉదయనవీన్, ఆదినారాయణ, బీపిఎంలు, ఏబీపీఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బోధవ్యాదిని నిర్మూలిద్దాం



మధిర రూరల్ ఆగస్టు 10 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి ఆధ్వర్యంలో బోధకాలు వ్యాది నివారణ మాత్రలు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ లో భాగంగా మండలంలో పలు అంగన్వాడీ హైస్కూల్ పాఠశాలలలోని పిల్లలకు ముందు జాగ్రత్తగా డెక్ మరియు ఆల్బండ్ జోల్ మరియు ఐవరిమెర్టిన్ అనే మూడు మందు బిళ్ళలు వయసును బట్టి మ్రింగిస్తారు అని ఎంపీపీ మొండెం లలిత వెంకయ్య, ఎంపీడీఓ షేక్ సిలర్ సాహెబ్, డా. పృథ్విల చేతులు మీదుగా ఈ రోజు మహాదేవ పురం హైస్కూల్ లో పిల్లలకు మ్రింగి%శీ%చి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాలసిబ్బంది స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మధిర సీపీఎస్ స్కూల్ నందు డా. పృథ్వి మరియు మున్సిపల్ ఆరోగ్య సిబ్బంది పిహెచ్సి దెందుకూరు మధిర ఎస్సి కాలనీ ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది సి పి యస్ ఉపాధ్యాయ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి 300 మందికి బీసీ బంద్ 50 మందికి బ్యాంకు లోన్స్, 85 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి తాండూరులో సమావేశంలో జేఎంఎస్ గార్డెన్ లో జరిగిన సమావేశంలో అందజేశారు . ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చేసి పాల్గొని ప్రసంగించారు. ఎవరికి లంచాలు ఇవ్వ ఇవ్వకూడదని ఉండదని ఈ స్థితి అలాంటి వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. కెసిఆర్ ప్రవేశపెడుతున్న పథకాలకు ప్రజలు ఆకర్షణవుతున్నారని ఏ ముఖ్యమంత్రి చేయని పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి లబ్దలకు ఆదుకుంటున్నారని నిరుద్యోగ సమస్య కోసం బీసీ బందు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్, మండల ఎంపీపీ అనురాధ, మున్సిపల్ వైస్ చైర్మన్ దీప నర్సింలు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీశైలం రెడ్డి ,సంక్షేమ అధికారి ఉపేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ తదితరులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బొల్లారం కౌన్సిలర్ చంద్రారెడ్డి చొరవతో కాలనీ రోడ్లకు మరమ్మతులు

మేడ్చల్ జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు మున్సిపల్ పరిధిలోని జ్యోతి నగర్ కాలనీ'లో వరద నీటితో ధ్వంసమైన రోడ్లను బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మరమత్తులు



చేయించారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ సిబ్బంది చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని కాలనీ వాసులకు సూచించారు. కాలనీ రోడ్లను బాగు చేయించిన కౌన్సిలర్'కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శేఖర్, దత్తు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్లోళ్ల నరసింహులు జన్మదిన వేడుకలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నరసింహులు జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. బుధవారం రాత్రి నరసింహులు జన్మదినం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వాటి సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి జన్మదిన కట్ చేశారు. దినం సందర్భంగా సీనియర్ నాయకులు అధికార ప్రతినిధి వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,నరసింహారెడ్డి డాక్టర్ సంపత్ తదితరులు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# బోధ వ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యత



మధిర రూరల్ ఆగస్టు 10 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలోమాటూరుపేట వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఈరోజు అన్ని గ్రామాలలో సామూహిక ఫైలేరియాబోధ వ్యాధి నివారణ ఉచిత మాత్రల పంపిణీ ప్రారంభించడం జరిగిందివైద్యాధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూలిభవిష్యత్ తరానికి బోధ వ్యాధి నుండి విముక్తిలిమా లక్ష్యం చిన్నారుల చిరునవ్వు సజీవంగా ఉండేలా సహాయం చేయండి. రెండు సంవత్సరములు దాటిన పిల్లలు, పెద్దలు అందరికీముందు జాగ్రత్తగా చర్యగాఈ మాత్రలు ఆహారం తీసుకున్న తర్వాత వేసుకోవాలని సిబ్బంది మీ ఇంటికి వస్తారని తెలియపరిచారు.క్యాంపులు సందర్శించారు. మర్లపాడు హై స్కూల్ విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కల్పించారుగ్రామాల్లో అంగన్వాడీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు,శిక్షణ పొందిన వాలంటీర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలోఈరోజు ప్రారంభించారుఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఐకెపిసిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై నగరంలో వైశ్య గర్జన..

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):వైశ్య సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం హక్కుల సాధనకై వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో నగరంలో వైశ్య గర్జన నిర్వహించనున్నట్లు వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గర్జనకు



సంబంధించిన పోస్టర్ ను వికాస వేదిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్య సామాజిక వర్గం ఉన్నత వర్గమైనప్పటికీ ఎంతోమంది పేదలు ఉన్నారని అన్నారు. సామాజిక కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉండే వైశ్యులు అన్ని రంగాలలో తీవ్ర వెనుకబాడును అనుభవిస్తున్నారని అన్నారు. కడు దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన వైశ్యుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆందోళన వైశ్యుల్లో ఉందని అన్నారు. వైశ్య కమిషన్ ను స్థాపించాలి, ఈడబ్ల్యూఎస్ లో వర్గీకరణ తేవాలి, వైశ్య కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలి, వైశ్య విద్యార్థులకు సైతం విదేశీ విద్య కోసం ఆర్థిక సహాయం అందించాలని, జనాభా దామాషా ప్రకారం రాజకీయాల్లో వాటా కల్పించాలి, పేద వైశ్యుల కోసం వైశ్య బందును ఏర్పాటు చేయాలని సమగ్ర కుటుంబ సర్వే నివేదికలోని అగ్రవర్ణాల వివరాలు జనసంఖ్య గణాంకాల ప్రకటించాలన్న అన్న ఏడు డిమాండ్ లతో వైశ్య గర్జన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ 1న సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించే గర్జనకు రాష్ట్రంలోని వైశ్యులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికాస వేదిక నాయకులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్లో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాదయాత్ర





మేడిపల్లి, ఆగస్ట్10 (ప్రజాపాలన ప్రతినిధి): హబ్సిగూడ డివిజన్లో ప్రజా సమస్యలపై ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. మీకోసం మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా 22వ రోజు హబ్సిగూడ డివిజన్ పరిధిలోని విశాల్ మార్ట్, గణేష్ నగర్, పిఎస్ కాలనీ, గుప్తా గార్డెన్, గోఖలే నగర్, మధుర నగర్ , శ్రీనివాసపురం, కామాక్షి పురం, నవరంగ్ గుడ కాలనీ ,బస్తీలలో ప్రాంతలలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బేతి స్వప్న రెడ్డి, హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ బివి చారీ, ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి హబ్సిగూడ డివిజన్లో ఉత్సాహంగా జోరుగా హుషారుగా పాదయాత్ర కొనసాగిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ తక్షణ పరిష్కారానికి అధికారులకు సూచించారు. ఈ పాదయాత్రలో ముఖ్యంగా గణేష్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించాలని, పారిశుద్ధ్య నిర్వహణ చేయించాలని, రోడ్లపై వర్షపు నీటి నిలువ లేకుండా చేయాలని, గుప్త గార్డెన్ సిసి రోడ్ ప్యాచ్ వర్క్, నవరంగ్గూడ,డ్రైనేజీ మ్యాన్ హోల్ కవర్స్ మార్చాలని , రోడ్లపై వేసిన చెత్త చెదారం తొలగించాలని, విద్యుత్ స్తంభాలు పక్కకు జరపాలని, శ్రీనివాస పురంలో బీ టీ రోడ్ ప్యాచ్ వర్క్ లు చెయ్యాలని, సిసి రోడ్లు వేయాలని , శ్రీనివాసపురంలోని సాయిరాం కాన్వెంట్ స్కూల్ పరిధిలో చెట్టు కొమ్మలను తొలగించాలని, విద్యుత్ దీపాలు వేయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. అందుకు ఎమ్మెల్యే ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా వెంకట్ రెడ్డి నగర్లో రూ 33 లక్షల వ్యయంతో 300 ఎం.ఎం.డయ సేవరేజ్ పైప్ లైన్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ చారి నివాసంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ పాదయాత్రలో జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, డీజీఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, వనంపల్లి గోపాల్ రెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, మేకల ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యేకి వినతి

శంకరపట్నం ఆగస్టు 10 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో వెలసిన కాకతీయుల కాలం నాటి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం పునర్నిర్మించడానికి ఎండోమెంట్ నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, ఎమ్మెల్యే



డాక్టర్ రసమయి బాలకిషన్ కు దేవాలయ కమిటీ సభ్యులు గురువారం వినతి పత్రం అందజేశారు. దేవాదాయ శాఖ అధికారులు ఆలయాన్ని సందర్శించి ఆలయానికి సంబంధించిన నమూనా, ఎస్టిమేషన్, ఎండోమెంట్, రిజిస్ట్రేషన్ వంటి పనులు పూర్తయ్యాయని, కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. గుడి నిర్మాణానికి 50 లక్షల నిధులు అంచనా వేశారని, కమిటీ తరపున రూ.10 లక్షల మ్యాచింగ్ గ్రాంట్ చెల్లించుటకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ నుంచి నిధులు మంజూరు చేయించాలని కోరగా, సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వేణుగోపాలస్వామి దేవాలయ పునర్నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడు గుర్రం రామస్వామి, చైర్మన్ గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోపు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి తనుకు ప్రభాకర్, ఉపసర్పంచి గజ్జెల్లి హనుమంతు, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు గంటా మహిపాల్, దేవాలయ కమిటీ సభ్యులు బండారి తిరుపతి, మోత్కూరు సమ్మయ్య, తనుకు ఓంకారం, వంగ సత్యనారాయణ, కృష్ణ స్వామి, పాలడుగుల బాబన్న, జూన్నాల రాయమల్లు, బొజ్జ కోటి, కొత్తపెల్లి రవి, సముద్రాల సంపత్, తాళ్లపల్లి రవి, తణుకు శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, గొడిశాల తిరుపతి, చేరుకు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల పెంపకం గ్రామీణ ప్రజలకు ఆర్థిక అభివృద్ధి సర్పంచులు, నంద్రు సుశీల, బుర్రి సునీత



మధిర రూరల్ ఆగస్టు 10 ప్రజాపాలన ప్రతినిధి మండలంలో కృష్ణాపురం, రాయపట్నం, గ్రామాలలో ఈరోజు పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు, నులిపురుగుల మందుల వైద్య శిబిరాలను గ్రామ సర్పంచులు బుర్రి సునీత, నంద్రు సుశీల పశు వైద్య శిబిరాలను ప్రారంభించినారుఈ వైద్య శిబిరాలను ప్రారంభించి ఈ సందర్భంగా సర్పంచ్ సుశీల,సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సన్న, చిన్న కారు, రైతులు తక్కువ పెట్టుబడుతో పాడిపరిశ్రమ పెంపకం అత్యంత ఆర్థికంగా లాభదాయకమని తెలిపారుఈ శిబిరంలో వి ఎల్ ఓ లు రఫీ అహ్మద్, లక్ష్మణరావు, జెవివో కొండల రావు, రమేష్, ఓఎస్ లు భాస్కర్, లక్ష్మీ సాయి చంద్రిక, జాన్ బీ, కరీమూన్, వెంకటేశ్వర్లు, గోపాల మిత్రులు బాలరాజు అప్పారావు సురేష్ బోస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో రామాలయ భూముల ఆక్రమణపై సర్వే చేసిన ఎండోమెంట్ అధికారులు



మధిర ఆగస్ట 10 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోరామాలయ భూముల ఆక్రమణ తొలగిస్తాం: ఎండోమెంట్ అధికారులు మున్సిపాలిటీ పరిధిలో 2.17 కుంటలుగా ఉన్న రామాలయ భూమి గత కొన్ని సంవత్సరాలుగా ఆక్రమణలకు గురి అవుతు ఉన్నది. గతంలో ఎన్ని విజ్ఞప్తులు చేసినా సరిగా స్పందించకపోవడంతో రామాలయ భూముల ఆక్రమణలు ఆగలేదు. గత వారం రోజుల క్రితం రామాలయం భూమిలో రోడ్డు నిర్మిస్తున్న స్థలాన్ని ఎండోమెంట్ అధికారులు పరిశీలించారు. రామాలయ చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు, స్థానిక ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందించి రామాలయం భూమి లో వేస్తున్న రోడ్ ను సైతం ఆపి సర్వే కి ఆదేశించారు. దీనితో నేడు ఎండోమెంట్ అధికారుల సమక్షంలో రామాలయ భూమి సర్వే కోసం ఉన్నతాధికారులు పరిశీలించారు. అక్రమంగా గురైన భూముల్లో ఎటువంటి నిర్మాణాలు నిర్మించిన వారికి నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని తొలగిస్తామని ఎండోమెంట్ ఉన్నత అధికారులు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ జిల్లా ఇన్స్పెక్టర్ సమత, ఈవో రామకోటేశ్వరరావు, నాగరాజు, సందీప్, రామాలయం చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు, శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, రామాలయం కమిటీ సభ్యులు పంతంగి శేషగిరి, మామిళ్ళపల్లి సతీష్, చలువాది కృష్ణమూర్తి, రామాలయం అయ్యగారు నారాయణ పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో అధికారం కాంగ్రెస్ పార్టీదే..

### టీపీసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు బానోతు బాలాజీ..

వైరా, ఆగస్టు 10 (ప్రజా పాలన న్యూస్): రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకుంటుందని కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, టీపీసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు బానోతు



బాలాజీ ధీమా వ్యక్తం చేశారు. గురువారం రాత్రి ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే చేసే అభివృద్ధి సంక్షేమ పనులు గురించి ప్రతి కూడలిలో సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేస్తున్న మానవతారాయ్..

తల్లాడ, ఆగస్టు 10 (ప్రజా పాలన న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గం లోని గంగారం గ్రామంలో గురువారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్



పార్టీ నియోజకవర్గ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా బూత్ లలో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టోలను ప్రచారం చేశారు.మొత్తం ఐదు రోజుల్లో గంగారం నాలుగు బూతుల్లో ఉన్న ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రతి మనిషిని కలిశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,ఐ కృష్ణ పాకల గూడెం షేక్ బడే సాహెబ్,రఫీ,పసల ఏడుకొండలు,కొమ్మేపల్లి బాజీ, వెల్లంపల్లి ఏడుకొండలు,కొమ్మేపల్లి యాకూబ్,సింగపోగు రంగయ్య,కిరణ్ పాల్గొన్నారు.

## కంది విత్తనాలు పంపిణీ చేసిన క్రీడా సంస్థ అధికారి




ఇబ్రహింపట్నం ఆగస్టు తేదీ 10 ప్రజాపాలన ప్రతినిది: చిత్తాపూర్ గ్రామంలో సర్పంచ్ బొడ్డు నాగరాజు అధ్యక్షతన వాటర్ సంస్థ వారి ఆధ్వర్యంలో క్రీడా కెవికె వారి సహకారంతో కంది విత్తనాల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో క్రీడా సంస్థ అధికారి వాటర్ సంస్థ ప్రతినిధులు చెన్నయ్య మూల కృష్ణ గౌడ్ పిసీ తండా సర్పంచ్ రాజు చిత్తాపూర్ తిప్పాయిగూడ తాళ్లపల్లి మరియు ఇతర గ్రామాలకు మొత్తం 300 మంది రైతులకు కంది విత్తనాల పంపిణీ చేయడం జరిగింది.

## గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే వారికి సహకరించాలి: జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: ప్రభుత్వం ఇల్లు లేని లబ్ధిదారులకు కోసం అందిస్తున్న గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారులకు అన్ని గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు సహకరించాలని షాబాద్ జడ్పిసి పట్నం అవినాష్ రెడ్డి తెలిపారు గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తులు ప్రారంభమైన నేపథ్యంలో గురువారం క్యాంపు కార్యాలయంలో సర్పంచులు ఎంపిటిసి లతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన దరఖాస్తు పత్రాలను అందించి సహాయ సహకారాలు అందించాలని సూచించారు కులం ఆదాయం సర్టిఫికెట్లతో పాటు ఇతర అవసరమైన వాటికోసం ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించి వారికి సహకరించాలని చెప్పారు గ్రామ కార్యదర్శులు సైతం రెండు రోజులే సమయం ఉన్నందున ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు శ్రీరామ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మల్లేష్, నరసింహారెడ్డి, పాండురంగారెడ్డి, కృష్ణ, అనిత, ఎంపిటిసిలు కరుణాకర్, డైరెక్టర్ సుధా యాదయ్య, కో ఆప్షన్ మెంబర్ చాంద్ పాషా నాయకులు దర్శన్, వెంకటరెడ్డి, కారు చిన్నయ్య, రామచంద్రారెడ్డి, యాదిరెడ్డి, సురేందర్ రెడ్డి,రామస్వామి, శ్రీ శైలం, రాజేందర్ రెడ్డి, దితరులు పాల్గొన్నారు.

## వంగవీడుబంజారా తండాలో నిద్రించిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క



మధిర రూరల్ ఆగస్టు 10 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో వంగవీడు గ్రామం లోఏఐసీసీ పిలుపు మేరకుఆదివాసీ గిరిజన సంరక్షణ హస్తం భాగంగా వంగవీడు తండా లో గిరిజనులతో కలిసి ఆటా పాటా.వారి ఇంటిని నుండి తెచ్చిన వంటకాలతో తండా మధ్యలో సహపంక్తి భోజనం చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లువంగవీడు తండా,మధిర మండలం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత, మధిర శాసనసభ్యులు లిభట్టి విక్రమార్క మల్లు మధిర మండలం వంగవీడు తండా లో బుధవారం రాత్రి బస చేశారు ..ముందుగా భట్టి విక్రమార్క కు గిరిజనులు వారి సాంప్రదాయ పద్దతిలో వాద్యాలు,నృత్యాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తండా లో గిరిజనులు తో కలిసి భట్టి విక్రమార్క నృత్యాలుచేసివారినిఉత్సాహపర్చారు,అనంతరం వారి ఇండ్ల నుండి తెచ్చిన ఆహారాన్ని గిరిజనులు భట్టి విక్రమార్క కి వడ్డించి అందరూ కలిసి భోజనం చేశారు, వారితో భోజనం చేస్తూ భట్టి విక్రమార్క వారి సమస్యలు,యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం తండా లోని భూక్యా గౌరియా నాయక్ ఇంట్లో రాత్రి గిరిజనుల మధ్య బస్స చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్. మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు. మాజీఎంపీటీసీ ఐలూరి సత్యనారాయణరెడ్డి. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మండల ఎస్టి అధ్యక్షులు బాణావత్ రమణా నాయక్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలూరు జనార్దన్ రెడ్డి. కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య. గ్రామ ఎస్టీ సెల్ నాయకులు భూక్య రాంబాబు. మాజీ సర్పంచ్. బండి వెంకటేశ్వర్లు. ధరావత్ రాము. భూక్య ధర్మ. బాణావత్ శ్రీను నాయక్. ధరావత్ గౌరియా నాయక్. ధరావత్ వెంకటేష్ నాయక్. ధరావత్ తులిశ. ధరావత్ తెరిసా. సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు. మండల నాయకులు పారుపల్లి విజయ్ కుమార్. నిడమానూరు వంశీ. ఆదిమూలం శ్రీనివాస్ బొల్లెద్దు రాజేందర్. కోటా నాగరాజ్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని గిరిజన తండాలో బస్స ఏసినారు

## సీఎం కెసిఆర్ కు మండల రేషన్ డీలర్ల సంఘం పాలాభిషేకం



బోనకల్ ఆగస్టు 10 ప్రజా పాలన ప్రతినిధి:హైదరాబాద్ లో రేషన్ డీలర్ల ప్రతినిధులతో జరిపిన చర్చలు సఫలీకృతమై రేషన్ డీలర్ల సమస్యలకు పరిష్కారం చూపిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి రేషన్ డీలర్ ల మండల అధ్యక్షుడు మండలంలోని రేషన్ డీలర్లు సమక్షంలో గురువారం మండల కార్యాలయం నందు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చాలీ,చాలని కమిషన్ తో ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్న రేషన్ డీలర్లకు కమిషన్ పెంపుతో పాటు జీవిత బీమా హెల్త్ కార్డులు వంటి సౌకర్యాలు కల్పించి రేషన్ డీలర్ల కు సంతోషాన్ని వారి జీవితాల్లో వెలుగును నింపిన సీఎం కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం పెంచిన రేషన్ డీలర్ల కమీషన్ క్వింటాకు 140 రూపాయలు,డీలర్లకు జీవిత భీమా 5 లక్షల రూపాయలు, గతంలో రెండు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ ఉండేదిని ప్రస్తుతం దానిని 5 సంవత్సరాలకు పెంచడం సంతోషమన్నారు. దురదృష్టవశాత్తు డీలర్ చనిపోతే అంత్యక్రియలకు తక్షణసాయంగా ప్రభుత్వం 10000 రూపాయలు,హెల్త్ కార్డు 2 లక్షలు ప్రకటించడం ఆనందంగా ఉందని గతంలో ఏ ప్రభుత్వం చెయని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. రేషన్ డీలర్ల సంక్షేమం కోసం కృషి చేసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజు, పౌరసరఫరాల శాఖామాత్యులు గంగుల కమలాకర్ ,ఆర్థిక శాఖామాత్యులు హరీష్ రావు, పద్మాదేవేందర్ రెడ్డి , పద్మారావు గౌడ్ , వినయ్ భాస్కర్ , 17,200 రేషన్ డీలర్ కుటుంబ సభ్యుల తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీ సుంకర రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు బంధం అచ్చయ్య, బోనకల్ మండల అధ్యక్షులు తోట లింగయ్య, మొర్ల అశోక్(బోనకల్), బుక్యా వరలక్ష్మి(బోనకల్),సతీష్ (లక్ష్మీపురం),సత్తార్ మియ ఆళ్లపాడు,రత్నామాల (బ్రాహ్మణపల్లి) తన్నీరు నర్మద(చొప్పకట్లపాలెం) ,ఊటుకూరి రత్నకుమారి (జానకిపురం) ,తూము పురుషోత్తంరావు, ( రాయనపేట) బడుగు హనుమంతరావు, గోవిందాపురం,నిమ్మ తోట సైదమ్మ (చిరునోముల) , పద్మ (ముష్టికుంట్ల). రమాదేవి (మోటమర్రి),కూచిపూడి శరత్ బాబు నారాయణపురం,గతం రమేష్ బాబు ( చిన్న బీరవల్లి), గార్లపాడు దారెల్లి సుందర్ రావు, పద్మ రావినూతల ,గోపి (తూటి కుంట్ల )పాల్గొని విజయవంతం చేయాలి.

## గ్రామపంచాయతీ వాటర్ మెన్ మస్కు చంద్రయ్యకి నివాళులర్పించిన సిఐటియు నాయకులు



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 10 ప్రజాపాలన ప్రతినిది :యాచారం మండల పరిధిలోని యాచారం గ్రామపంచాయతీ వాటర్ మ్యాన్ మస్కు చంద్రయ్య వయసు 50 ఉదయం ఉదయం 6 గంటలకు మరణించడంతో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ సిఐటియు యాచారం మండలం కమిటీ ఆధ్వర్యంలో పార్థివ దేహానికి పూలదండ వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ మండల అధ్యక్షులు బోడ కృష్ణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి యాచారం గ్రామపంచాయతీ లో ఉన్న ప్రజలకు నీళ్ళు అందించడంలో మస్కు చంద్రయ్య ప్రధాన పాత్ర ఉందని అన్నారు . యాచారం గ్రామపంచాయతీకి అనేక సేవలు అందించాడని అన్నారు. ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు వాళ్లు చదువుతున్నారు. కావున తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యాచారం గ్రామపంచాయతీ వాటర్ మ్యాన్ మస్కు చంద్రయ్య కుటుంబాన్ని ఆదుకొని 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల ఉపాధ్యక్షులు రాము జగన్ శరణం మైసమ్మ జంగయ్య మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు అందరూ పాల్గొన్నారు.

## గోడ కూలి విద్యార్థుల గాయాలకు కారణమైన ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు చేయాలి



బోనకల్, ఆగస్టు 10 ప్రజాపాలన ప్రతినిధి: బీసీ గురుకుల పాఠశాలలో శిథిలావస్థలో భవనాల్లో బీసీ గురుకుల పాఠశాల నడిపిస్తు నిన్న 10వ తరగతి విద్యార్థి ఎం అరవింద్ అనే విద్యార్థి పై పాత గోడ కూలి ఇటుకలు మొహం పై కాలు మీద పడి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న అరవింద్ ను గురువారం ఖమ్మం కిమ్స్ ఆస్పత్రిలో అరవింద్ ని ఏఐఎస్ఎఫ్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలు శిథిలావస్తు చేరుకున్న భవనాలలో గురుకుల పాఠశాల కోల్పోతాయని తెలిసిన ప్రభుత్వ అధికారులు కానీ కళాశాల ప్రిన్సిపల్ గాని అదే గురుకుల పాఠశాలలో విద్యార్థులను పెట్టి విద్యను బోధించడం దుర్మార్గమన్నారు, బుధవారం బోనకల్ మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాలలో గోడ కూలి విద్యార్థులపై బలమైనటువంటి ఇటుకలు రాళ్లుపడడంతో అరవింద్ కు కాలు విరగడం జరిగిందని, విద్యార్థి పూర్తిగా నయం అయ్యేంతవరకు ప్రభుత్వ అధికారులే ఆస్పత్రిల ఖర్చును భరించాలని కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ప్రతి గురుకుల పాఠశాలకు ఖమ్మం జిల్లా కలెక్టర్ చైర్మన్గా ఉంటారు. కనీసం జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలో తక్షణమే సందర్శించాలని ఆయన కోరారు. చదువుకోవడానికి వస్తున్నటువంటి విద్యార్థుల చేత వారికి చదువులు చెప్పకుండా ప్రిన్సిపాల్ ప్రమాదకరమైనటువంటి పనులు చేయిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే బుధవారం జరిగిన ఘటనకు ప్రభుత్వ అధికారుల బాధ్యత వహించే విద్యార్థికి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమం



ఎరుపాలెం ఆగస్టు 10 ప్రజాపాలన ప్రతినిధి ఎరుపాలెం మండలంఎర్రుపాలెం గ్రామంలోప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల్లో రాగి జావా విద్యార్థులందరికీ పంపిణీ చేస్తుంది . దీనిలోభాగంగా ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రుపాలెం నందు విద్యార్థిని విద్యార్థులకు సర్పంచి మొగిలి అప్పారావు చేతుల మీదగా రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ రాగి జావా విద్యార్థులు తాగటం వల్ల ఎన్నో అనారోగ్య కారణాల నుంచి విద్యార్థులను రక్షిస్తుందని, తద్వారా పౌష్టికాహారం లభిస్తుంది. అని తెలియజేశారు. ఇటువంటి ప్రతిష్టాత్మకమైన మంచి కార్యక్రమము చేపట్టిన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి మురళి మోహన్ రావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఎన్నిక



ఇబ్రహింపట్నం ఆగస్టు తేదీ 10 ప్రజాపాలన ప్రతినిది :అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ముఖ్యుల సమావేశం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో జరిగింది ఆ సమావేశంలో నూతనంగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా మహేశ్వరం నియోజకవర్గంలోని కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బర్ల జగదీష్ యాదవ్ నియమించడం జరిగింది వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి మరిపల్లీ అంజయ్య తో కలిసి మాట్లాడుతూ యాదవ సంఘం బలవపేతం కోసం నూతనంగా ఎన్నుకోబడ్డ అనిల్ కుమార్ యాదవ్ ని యాదవ సంఘం కోసం కృషి చేయాలని కోరారు కాబోయే రోజుల్లో యాదవ సంఘం తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు అదేవిధంగా రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈ నేల బీపీ మండల్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు అదేవిధంగా ఆయన జయంతిని మరియు వర్ధంతిని అధికారికంగా ప్రభుత్వం చేపట్టేవిధంగా కార్యక్రమాలను చేయాలనీ కోరారు అదే విధంగా మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకురాలు గాన కోకిల బెల్లి లలిత యాదవ్ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ ఆమె జయంతి వర్ధంతులను అధికారికంగా ప్రభుత్వం చేపట్టే విధంగా కోరారు ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు కసారమోని మల్లేష్ యాదవ్ , రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికుడి రఘునాథ్ యాదవ్, మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్ , ముచ్చర్ల వెంకటేష్ యాదవ్ , ఎలుగేపల్లి శ్రీరామ్ యాదవ్ , చింతం బాలరాజు యాదవ్, , ముద్ధం వెంకటేష్ యాదవ్ , పొలమోని మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ , రామకృష్ణ యాదవ్ గ, చందు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పల్లె నిద్ర



మంచిర్యాల టౌన్, ఆగష్టు 10, ప్రజాపాలన: ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐసీసీ పిలుపు మేరకు బుధవారం పల్లె నిద్రను చేపట్టింది. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ హాజీపూర్ మండలంలోని గిరిజన ప్రాంతమైన నాగారం లో పల్లె నిద్రలో పాల్గొని గ్రామంలోని గిరిజనులతో కలిసి సమావేశమయ్యారు అనంతరం వారి స్థితిగతులను అడిగి తెలుసుకుని పలు సమస్యల పై చర్చించారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన ప్రాంతాల పై ముఖ్యమంత్రి కేసీఆర్ అపారమైన ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారని కనీస మౌలిక సదుపాయాలు అందించడంలో విఫలం అయ్యాడు అని అన్నారు. గిరిజనల పై పెరుగుతున్న దురాగతాల పై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అమాయక ఆదివాసులను వెంటనే ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆదివాసుల సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బోదకాలు వ్యాధి నివారణ చర్యలు నిర్వహణ





బోనకల్ ఆగస్టు 10 ప్రజా పాలన ప్రతినిధి:బోదకాలు వ్యాధి నివారణ కోసం మండల జనాభాలోని 2 సం.లు పైబడిన వారందరికి ఈ నెల 10వ తేదీ నుండి12 వరకు బూత్ లెవెల్,13 నుండి 22 వరకు ఇంటి ఇంటికి,23 నుండి 25 వరకు మాప్ అప్ కార్యక్రమం నిర్వహించును. ఈ కార్యక్రమంలో 2సంవత్సరాలు పై బడిన వారికందరికి ఆల్బెండజోల్ మాత్ర, ఐవరమెక్టిన్ మాత్రలు, డీఈసీ మాత్రలు ఇవ్వటం జరుగుతుందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్ నందు పిల్లలకు మాత్రలు వేసి ప్రారంభించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ స్రవంతి, సిహెచ్ఓ పి శ్రీనివాసరావు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ఏఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా "కింగ్ ఆఫ్ కోతా" ట్రైలర్




దుల్కర్ సల్మాన్ మరియు ఐశ్వర్య లక్ష్మి ప్రధాన పాత్రల్లో నటించిన కోలీవుడ్ చిత్రం కింగ్ ఆఫ్ కోతా ఈ ఓనం సందర్భంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. దీనికి ముందు, అభిలాష్ జోషి దర్శకత్వం వహించిన దాని థియేట్రికల్ ట్రైలర్‌ను ఈ రోజు ఆవిష్కరించారు. ట్రైలర్ పవర్ ఫుల్ గా ఉంది. అనేక యాక్షన్ సన్నివేశాలను కలిగి ఉంది.సినిమాపై ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేకెత్తించేలా మేకర్స్ ట్రైలర్‌ను కట్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరియు ఖచ్చితమైన యాక్షన్ కట్‌ల కలయిక ట్రైలర్ పై అంచనాలను పెంచేసింది. దుల్కర్ సల్మాన్ యొక్క ఫ్యాన్స్ కి ఇది పెద్ద ట్రీట్ అని చెప్పాలి. దుల్కర్ సల్మాన్ మరియు ఐశ్వర్య లక్ష్మితో పాటు, కింగ్ ఆఫ్ కోతాలో చెంబన్ వినోద్, షబీర్ (డ్యాన్స్ రోజ్), నైలా ఉష, షమ్మీ తిలకన్, శాంతి కృష్ణ, ప్రసన్న, గోకుల్ సురేష్, అనిఖా సురేంద్రన్, శరణ్ శక్తి మరియు అనేక ఇతర ప్రముఖ నటీనటులు కూడా ముఖ్యమైన పాత్రల్లో నటించారు. జీ స్టూడియోస్ సహకారంతో, వేఫేరర్ ఫిల్మ్స్ ఈ సినిమా ను నిర్మిస్తోంది. దీనికి షాన్ రెహమాన్ మరియు జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు.

## భీమాలో గోపీచంద్ తో రొమాన్స్ చేయనున్న ధనుష్ హీరోయిన్!




టాలీవుడ్ హీరో గోపీచంద్ కన్నడ దర్శకుడు ఎ హర్షతో యాక్షన్ డ్రామా భీమా కోసం చేతులు కలిపారు. ముఖ్యమైన చిత్రీకరణ దశను పూర్తి చేసిన తర్వాత, ఈ చిత్రం మళ్లీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. తాజా ప్రకటనలో, ప్రముఖ మహిళా పాత్ర కోసం ప్రియా భవానీ శంకర్‌ని ఎంపిక చేసినట్లు నిర్మాతలు వెల్లడించారు. తిరు నటి కళ్యాణం కమనీయం చిత్రంలో సంతోష్ శోభన్ సరసన తన టాలీవుడ్ అరంగేట్రం చేసింది.సత్య దేవ్ ప్రధాన పాత్రలో నటించిన జీబ్రాలో తదుపరి ఆడియెన్స్ ను ఆకట్టుకునేందుకు సిద్ధంగా ఉంది. భీమాలో, గోపీచంద్ పోలీసు పాత్రను పోషిస్తున్నారు. కెకె రాధామోహన్ సినిమా నిర్మాణానికి సపోర్ట్ చేస్తున్నారు. KGF సినిమాతో హిట్ కొట్టిన రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

## మహేశ్ బాబుకు పోటీగా ఎన్టీఆర్..



ఇండస్ట్రీలో హీరోలు, హీరోయిన్లు.. కేవలం సినిమాల్లోనే కాదు ఇతర వ్యాపారాలు చేస్తుంటారు. అలానే ఇతర కంపెనీల బ్రాండ్ ప్రమోషన్స్ కూడా చేస్తుంటారు. అయితే ఈ బ్రాండ్ ప్రమోషన్స్ కోసం టాలీవుడ్ లో ఎంతో మంది హీరోలున్నా.. ఎక్కువగా టాప్ కంపెనీలన్నీ సూపర్ స్టార్ మహేశ్ బాబు చుట్టూనే తిరుగుతుంటాయి. ఆ తర్వాత అల్లు అర్జున్, ఈ మధ్య విజయ్ దేవరకొండ ఎక్కువగా కనిపిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే మహేశ్ బాబు ఈ సినిమాల కన్నా.. యాడ్స్, బ్రాండ్ ప్రమోషన్స్ ద్వారానే ఎక్కువ ఆర్జిస్తారని కూడా మాటలు వినిపిస్తుంటాయి. భారీ స్థాయిలో రెమ్యునరేషన్ ఛార్జ్ చేస్తారట. అయితే ఇప్పుడు ఆర్ఆర్ఆర్ తో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న ఎన్టీఆర్ కూడా ఈ బ్రాండ్ ప్రమోషన్స్ లో కాస్త ఎక్కువగానే కనిపిస్తున్నారు. ఆయన ఇప్పుడీ యాడ్స్ కోసం చేసే ఛార్జ్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. మహేశ్ తీసుకునే పారితోషికానికి దాదాపుగా మ్యాచ్ అయ్యేలా తారక్ కూడా తీసుకుంటున్నారని అంటున్నారు. తాజాగా తారక్.. గుబురు గడ్డం, కళ్ళజోడు, సూపర్ హెయిర్ స్టైల్ తో వావ్ అనిపించేలా కనిపించి సర్ ప్రైజ్ చేశారు. ఇది ఓ ప్రముఖ యాడ్ షూటింగ్ అని వార్తలు వచ్చాయి. దీని కోసం ఆయన దాదాపు రూ. 8 నుంచి రూ. 10కోట్లు తీసుకున్నారని ప్రచారం సాగింది. అంతే కాకుండా మరో రెండు బడా బ్రాండ్ ప్రమోషన్స్ కు కూడా సైన్ చేశారట. వీటికి కూడా బాగానే ఛార్జ్ చేశారని సమాచారం అందింది. అంతకుముందు రీసెంట్ గా లీషియస్ ఫుడ్, యాపీ ఫిజ్, మెక్ డొనాల్డ్స్ వంటి ప్రకటనలతో ఆడియెన్స్ ముందుకు వచ్చారు తారక్. ఈ ప్రకటనల కోసం ఆ సంస్థలు ఎన్టీఆర్ కు భారీగానే పారితోషికం ఇచ్చాయని వార్తలు వచ్చాయి. దీని బట్టి ఇప్పుడు ఎన్టీఆర్ కూడా బ్రాండ్ ప్రమోషన్లలో జోరు చూపిస్తున్నారని, మహేశ్ కు పోటీగా ఆయన రేంజ్ కు దగ్గరగా ఛార్జ్ చేస్తూ రెమ్యునరేషన్ అందుకుంటున్నారని బయట మాటలు వినిపిస్తున్నాయి. మొత్తంగా యాడ్స్ రెమ్యునరేషన్ విషయంలో మహేశ్ కు చేరువలో తారక్ ఉన్నారని చెబుతున్నారు. ఇకపోతే ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర సినిమాలో నటిస్తున్నారు. 'జనతా గ్యారేజ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ మూవీ తర్వాత ఎన్టీఆర్ – కొరటాల కాంబోలో రానున్న సినిమా ఇది. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ చిత్రంతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ అరంగేట్రం చేస్తోంది. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు.

## ఎన్టీఆర్..చిరంజీవి లా పవన్ ఎదిగేవారు!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా కెరీర ప్రారంభించి రెండున్నర దశాబ్దాలవుతుంది. ఇన్నేళ్లలో ఆయన కేవలం 30కి పైగానే సినిమాలు చేసారు. 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయ్' నుంచి తాజా ప్రాజెక్ట్ 'ఉస్తాద్ భగత్ సింగ్' ని కలుపుకుంటే తేలిన లెక్క అది. కేవలం పవన్ ఏడాదికి ఒక్క సినిమా చేసుకుంటూ రావడం వల్ల ఇన్ని తక్కువ సినిమాలు చేయగలిగారు. ఒకటి రెండేళ్లలో రెండు సినిమాలు చేసారు తప్ప! అంతకు మించి పవన్ వేగం ఎక్కడా కనిపించదు. భారీగా రెమ్యునరేషన్ అయితే ఈ మధ్య రాజకీయాల్లో బిజీ అయిన తర్వాత సినిమాల వేగం కాస్త పెంచారు. అది కూడా అనివార్య కారణాల వల్ల డబ్బు అవసరం ఏర్పడటంతోనే సినిమాలు స్పీడ్ పెంచినట్లు చెప్పొచ్చు. ఆరకంగా అభిమానుల కోరిక కొంత వరకూ నెరవేరుతుంది. ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టిన తర్వాత పీకే సినిమాలకు రిటైర్మెంట్ ఇచ్చేస్తారని..రెండు పడవల ప్రయాణం అంత శ్రేయస్కరం కాదని భావించి పవన్ జనసేన తో ప్రజల సేవకే అంకితమవుతారని ఆయన సహా చాలా మంది భావించారు. కానీ పవన్ వదిలేద్దాం అన్నా..పరిశ్రమ ఆయన్ని వదలడం లేదు. తాజాగా పవన్ కళ్యాణ్ కెరీర్ జర్నీని ఉద్దేశించి సీనియర్ రచయిత పరుచూరి గోపాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'పవన్ కల్యాణ్ బాగుండాలని కోరుకునేవారిలో నేను ఒకడిని. పవన్ సినిమాలు ఆపకూడదు. ఇలాగే కొనసాగించాలి. సమయం లేకపోతే సీనియర్ ఎన్టీఆర్ లా అప్పుడప్పుడైనా సినిమాల్లో కనిపించాలి. ఆయన సినిమాలు గ్యాప్ లేకుండా ఎక్కువ సినిమాలు చేసినట్లు అయితే ఇప్పటికే ఎన్టీఆర్..చిరంజీవిలా పదిహేనళ్లకే ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకునేవారు.

కానీ ఆయన గ్యాప్ కొంతవరకూ వెనక్కి లాగుతుంది. ప్రజల్లో..ప్రేక్షకుల్లో ఎంతో బలమైన నటుడు. సినిమాలు ఆపకూడదు.ఆయన కోరుకున్న రంగంతో పాటు సినిమాలు కొనసాగించాలి. సమాజం మారాలని..అధికారం ఒకరి చేతుల్లోనే ఉండకూడదని పాటు పడుతున్నారు. ఇక పవన్ నటించిన బ్రో సినిమా సాయితేజ్ ప్రమోషన్ కోసం చేసినట్లు ఉంది' అని అన్నారు.

## 'బేబి' బ్యూటీ మాటకే ఓటేసిన కావ్య!



ప్రయత్నిస్తే తెలుగు సినిమాల్లో తెలుగు అమ్మాయిలకు ఛాన్స్ లు ఎందుకు రావు? అన్నది 'బేబి' బ్యూటీ వైష్ణవి చైతన్య బలమైన వాదన. ఎనిమిదేళ్లు ప్రయత్నించి బేబి సినిమాతో వైష్ణవి నిరూపించుకున్న సంగతి తెలిసిందే. యూ ట్యూబర్ గా ప్రారంభమై నేడు కుర్రాళ్ల గుండెల్లో వీణ మోగించేస్తోంది. వైష్ణవికి రకరకాల ఆఫర్లు వస్తున్నట్లు మీడియా కథనాలు వెడెక్కిస్తున్నాయి. అమ్మడు అంత డిమాండ్ చేస్తుంది? ఇంత డిమాండ్ చేస్తుందంటూ గాపిప్లు. బ్యాకెండ్ లో మెగా సపోర్ట్ కూడా కనిపిస్తుంది. ఇదే కోవలో ప్రణవి అనే మరో తెలుగు నటి కూడా తెలుగు వాళ్లకు అవకాశాలు వస్తాయి. అవి ఆలస్యమ వొచ్చు అంతే తేడా అంది. ఎంతకాలం అని పరభాష నటులపై ఆధారపడతారు? తెలుగు వాళ్లకు ఓ టైమ్ వస్తుంది. అప్పుడు తప్పక అవకాశాలు వస్తాయని ధీమా వ్యక్తం చేసింది. తాజాగా కావ్య కూడా వైష్ణవి మాటకే ఓటేసింది. 'నటిగా నా ప్రయాణం బాగుంది. 'మసూద'..'బలగం'.. ఇప్పుడు 'ఉస్తాద్' ముగ్గురు దర్శకులు తమ పాత్రలకి తెలుగు అమ్మాయి కావాలనుకున్నారు. అలా నాకు ఈ అవకాశాలు వచ్చాయి. ఆ కోణంలో తెలుగు అమ్మాయి అవ్వడం అదృష్టంగా భావిస్తున్నా. భాష వస్తేనే ఛాన్స్ వస్తుందని కాదు. నటన చాలా ముఖ్యం. భవిష్యత్ లో నేను తమిళ సినిమాలు చేయోచ్చు..మలయాళ సినిమాలు చేయోచ్చు. తెలుగు అమ్మాయిలకు అవకాశాలు రావడం లేదనే అంశంపై చర్చ అనవసరం అనిపిస్తుంది. శ్రీదేవి..సావిత్రి గొప్ప అవకాశాలు అందుకున్నారు. విజయాలు అందుకుని ఎప్పుడో తమని తాము నిరూపించుకున్నారు. దర్శకులకు ఫలానా పాత్రకు తెలుగు అమ్మాయి సూటవుతుందంటే తప్పకుండా వాళ్లనే పెట్టుకుంటారు. ఇక్కడ వాళ్ల ఛాయిస్ అనేది ముఖ్యం. వాళ్లు రాసుకున్న కథని బట్టి ఉంటుంది. తెలుగు వాళ్లకు ఇక్కడ మంచి భవిష్యత్ ఉంది. ఇప్పుడు పరిశ్రమలో చాలా మార్పులొచ్చాయి. కొత్త వాళ్లని బాగా ప్రోత్సహిస్తున్నారు. ప్రతిభ ఉన్న వారంతా సక్సెస్ అవుతున్నారు. ఆ రకంగా మనం సన్నదం కావడం అన్నది అతి ముఖ్యమైన అంశం' అని అంది.

## చిరంజీవి నెక్ట్స్ మూవీ పై ఇంట్రెస్టింగ్ బజ్



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో, డైరెక్టర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కిన మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ భోళా శంకర్ రేపు వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. తమన్నా భాటియా ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి మహతి స్వర సాగర్ సంగీతం అందించారు. అయితే, బింబిసార ఫేమ్ మల్లిడి విశిష్ట తో మెగాస్టార్ రాబోయే చిత్రం (మెగా 157) ఉన్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రం గురించి ఒక ఇంట్రెస్టింగ్ బజ్ ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ రూమర్స్ నిజమైతే నవంబర్‌లో సినిమా అట్టహాసంగా ప్రారంభం కానుంది. దీనిపై మేకర్స్ ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ప్రముఖ ప్రొడక్షన్ బ్యానర్ అయిన యూవీ క్రియేషన్స్ ఈ భారీ ప్రాజెక్ట్ ను నిర్మించనుంది. ఇది ఒక సోషియో ఫాంటసీ డ్రామా అని తెలుస్తోంది. ఈ చిత్రం కి సంబందించిన వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989